ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 4 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 274 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 6.5 డిగ్రీలు

రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత.. అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు



## ఆర్ఆర్ఆర్ భూసేకరణ త్వరగా

# పూర్తి చేయాలి

**రైతులకు వీలైనంత ఎక్కువ మొత్తం అందాలి.. ఈ విషయంలో కలెక్టర్లు చొరవ చూపాలి**

**దీని కోసం ప్రజా ప్రతినిధులు, రైతులతో చర్చించండి**

**దక్షిణ భాగం అలైన్‌మెంట్ చేయించండి**

**అటవీ, పర్యావరణ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు**

**అండర్‌పాసల నిర్మాణానికి ముందే జాగ్రత్తలు తీసుకోండి**

**మూడేళ్లలో 'హ్యామ్' విధానంలో రోడ్లు పూర్తి కావాలి: రేవంత్**



**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్):** ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని, రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలని నిర్దేశించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూసేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. "భూసేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించండి. తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను వివరించండి. తద్వారా భూ సేకరణను వేగవంతం చేయవచ్చు" అని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున.. హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని నిర్దేశించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, వాటికి ఔటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ

# ఎన్‌కౌంటర్



రాయ్‌పూర్, జనవరి 03: మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మరి కొంత మంది గాయపడినట్లు సమాచారం. అయితే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు ఇంకా కొనసాగుతోన్నట్లు తెలుస్తోంది. అయితే సంఘటన స్థలంలో భద్రతా దళాలు కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌ను గరియాబంద్ జిల్లా ఎస్పీ ఎస్.పీ.నిఖిల్ రఖేచా ధృవీకరించారు.

మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది గరియాబంద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైనట్లు భద్రత బలగాలనకు సమాచారం అందింది. దీంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. దాంతో భద్రతా బలగాలపై కాల్పులకు దిగారు. ఆ వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఈ నేపథ్యంలో కొన్ని గంటల పాటు ఈ ఎన్‌కౌంటర్ కొనసాగింది. అయితే ఈ కాల్పుల్లో మరణించిన మావోయిస్టులను గుర్తించాల్సి ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

మరోవైపు మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తారక్క సైతం ఉన్నారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ భార్య తారక్క. ఇక మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సోదరుడే ఈ వేణుగోపాల్. ఇంకోవైపు కిషన్ జీ భార్య సుజాత

## రోడ్డు నిబంధనలు ఉల్లగించిన వారి

# లైసెన్స్‌లు రద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్ మాస్ వార్నింగ్

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్):** రోడ్డు నిబంధనలు ఉల్లగించిన వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. రోడ్డు రవాణా , ఆర్టీసీ, భవనాలు రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ పాయింట్లను గుర్తించి తొలగిస్తామని చెప్పారు. ఈ నెల 7 వ తేదీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీతో భేటీ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై చర్చిస్తామని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పై అవేర్నెస్ కల్పిస్తామని అన్నారు. భాగ్యనగరంలో అనేక జంక్షన్‌లు వస్తున్నాయని.. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ ఒక ముగ్గరికి అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# హైదరాబాదీలకు శుభవార్త..



**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్):** ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ జల మండలి బోర్డుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. హైదరాబాద్ మహానగరంలో వినియోగదారులకు సమర్థవంతంగా మంచినీటి సరఫరా చేసే ప్రణాళికలపై మాట్లాడారు. గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్న సాగర్ నుంచా లేక కొండపోచమ్మ సాగర్ నుంచి నీళ్లు తీసుకురావాలా అనే అంశంపై చర్చించారు. మల్లన్న సాగర్



## రంగంలోకి మంత్రి సీతక్క..

### ఆ టీచర్ల చర్చలు సఫలం



## స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక,..

### మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్):** తమ ప్రభుత్వం స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు.



## నాగోబా జాతరకు

# ముహూర్తం ఫిక్స్..

జాతర ఉత్సవాలకు తెరలేపిన మేస్రం వంశీయులు

ఏడు గ్రామాలకు జాతర ఆహ్వానం



# ఆర్ఆర్ఆర్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

అటవీ శాఖ కొర్రీలేంటి? సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు

రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ సమస్యల పరిష్కారానికి ఆర్అండ్‌బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్– విజయవాడ (ఎన్‌హెచ్– 163జీ) రహదారి, ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్– 63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్ – 563) రహదారుల నిర్మాణంతోపాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో (ఎల్‌డబ్ల్యూఎఫ్) రోడ్ల నిర్మాణానికి సంబంధించి భూ్యసకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలను పాటించకపోవడంతో సమస్యలు ఉన్నాయని ఆయన బదులిచ్చారు. దాంతో, రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని కేటాయించాలని, వారితో పది రోజులకోసారి సీఎస్ సమీక్షించి త్వరగా అనుమతులు వచ్చేలా చూడాలని నిర్దేశించారు. ఇక్కడ కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖల మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌లను విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దాంతో, రైతులు కిలోమీటర్ల కొద్దీ దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని, ఈ మేరకు నిర్మాణ సమయంలోనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

హ్యామ్ విధానంలో..

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్‌ల తయారీ, రహదారుల నిర్మాణంలో క్రియాశీలంగా వ్యవహరించాలని నిర్దేశించారు. ఈ రహదారుల నిర్మాణం మూడేళ్లలో పూర్తికావాలని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెనలను వెంటనే నిర్మించాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు 'లీడ్స్ 2024 అచీవర్' అవార్డు

పారిశ్రామికాభివృద్ధిలో కీలకమైన మౌలిక వసతుల కల్పనలో మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్రాలకు డిపార్ట్‌మెంట్ ఫర్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) ఇచ్చే లీడ్స్ (లాజిస్టిక్స్ ఈజ్ ఎక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ లీడ్స్) 2024 అచీవర్స్ అవార్డు తెలంగాణకు దక్కింది. కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి, డైరక్టర్ లాజిస్టిక్స్ డా.విష్ణు రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. దీంతో పరిశ్రమలకు అవసరమైన లాజిస్టిక్స్ కల్పనలో తెలంగాణ 2024లో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.

## రోడ్డు నిబంధనలు ఉల్లగించిన వారి లైసెన్స్‌లు రద్దు

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతాపై రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

రహదారి భద్రతా పోస్టర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. రవాణా శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురషెట్టి, విశ్వ ప్రసాద్ అడిషనల్ సీపీ ట్రాఫిక్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఈరోజు నుంచి ప్రారంభం అయ్యాయని చెప్పారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, ప్రమాదాలు నివారించాలని ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. తెలంగాణలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రవాణా శాఖ, పోలీస్ శాఖ , విద్యా శాఖ అన్ని రకాల డిపార్ట్మెంట్‌లు ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని రవాణా శాఖ పక్షాన కోరామన్నారు. రోడ్డు భద్రతపై ఎవరికి వారు అవగాహనతో అమలు చేయాలని చెప్పారు.

ప్రజలు చైతన్యం కావాలని.. సామాజికంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో యునిసెఫ్ సహకారంతో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సంవత్సరం 500 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో ఈ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నతనం నుంచే ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏ కార్యక్రమం అయినా చిన్నప్పుడు నేర్చుకున్నది పెద్దయిన తర్వాత ఉపయోగపడుతుందని అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై సిలబస్‌లో మరింతంగా ఫోకస్ పెట్టేలా క్యాబినెట్‌లో మాట్లాడతామని తెలిపారు. బయటకు వెళ్లినప్పుడు బాధితులతో ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక,..

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఇవాళ(శుక్రవారం) కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పుల్లెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉంది: పుల్లెల గోపిచంద్

దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:

మణికొండ మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి బలోపేతానికి ప్రతి నాయకుడు శ్రమించాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలు సూచించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి పార్టీ బలంగా ఉందని తెలిపారు. క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. అనంతరం సీతారాం ధూళిపాల్ల మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్,రూపా రెడ్డి,రాజేంద్రప్రసాద్,అందె లక్ష్మణ్ రావు,ఉపెంద్రనాథ్ రెడ్డి,విజయ లక్ష్మి,రాంసుబ్బారెడ్డి,ఆరీఫ్ మొహమ్మద్,టోనీ,శ్రీధర్,సుమ,రేఖ,కృపాకర్,రవి,అనూష,మంజు,అన్ను,గుట్టమీది నరేందర్,విఠల్,మల్యాద్రి నాయుడు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు నరేందర్, విటల్

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:
మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విటల్ లు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి వారికి పలు సూచనలు చేశారు. పార్టీ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు.



## శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:
సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు శ్రమించాలని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ సూచించారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి దారి చెప్పిన మహనీయురాలే సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పూలే ఆశయ సాధనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సిబ్బంది, టీఎస్ఎస్ఓ శంషాబాద్ కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి :మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డిలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. నూతన సంవత్సరంలో బీఆర్ఎస్ మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## నాగోబా జాతరకు ముహూర్తం ఫిక్స్..

ఇంద్రవెల్లి : ప్రకృతి ఆరాధకులైన ఆదివాసులు పుష్యమాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఏటా ఈ మాసంలో ఆరాధ్య దైవం వర ప్రదాయినిగా నాగోబా ఉత్సవాలు జరపడం ఆనవాయితీ. ఆదివాసి సంప్రదాయం ప్రకారం అత్యంత కఠిన నియమనిష్ఠలతో ఏటా పుష్య మాసంలో ఈ పూజలు జరపడం జరుగుతుంది.శుక్రవారం ప్రఖ్యాతిగాంచిన కేస్లాపూర్ గ్రామం నుండి రథయాత్రను ప్రారంభించారు. ఈనెల 28న జరిగే కేస్లాపూర్ నాగోబా జాతరకు తమ కులస్తులను ఆహ్వానంగా మర్యాదపూర్వకంగా ఏడు గ్రామాల్లో మకాం వేస్తూ వారిని పిలుస్తారు. ఈ సందర్భంగా కటోడ ప్రధాన్ లు ఈ రథంపై వెళ్లడం ఆనవాయితీ. నేడు కేస్లాపూర్ కుండా సిరికొండ మండలం రాజంపేట వద్ద బసచేస్తూ ఆనవాయితీగా జాతరకు కుండలు చేసే కుమ్మరికి నూతన కుండలను నిర్మించడానికి ఆదేశిస్తారు. అలాగే 4వ తేదీ, రాజంపేట నుండి కువాడికి వెళ్తారు.5వతేదీ నా సోయంగూడకు వెళ్తారు. 6వ తేదీ సోయంగూడ నుండి గిన్నెరకు వచ్చి బస చేస్తారు. 7వతేదీన గిన్నె రా నుండి సాలివాడకు వెళ్తారు. అలాగే 8వ తేదీన సాలివాడ నుండి బయలుదేరి వడగంలో బస చేస్తారు. 9వతేదీన పొడగమ నుండి బయలుదేరి కేస్లాపూర్ నుండి ఇంటి వద్దకు వస్తారు. ఇలా ఏడు రోజులపాటు వీరి సంస్కృతిలో భాగంగా జాతరకు ఆహ్వానంగా బంధుమిత్రులను పిలవడం అనవాయితీ.

### ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

అలియాస్ మైనా బాయ్ అరెస్ట్ అయినట్లు గతేడాది అక్టోబర్‌లో మీడియాలో పలు కథనాలు అయితే వెల్లువెత్తాయి.వైద్య చికిత్స కోసం ఛత్తీస్‌గఢ్ నుంచి ఉమ్మడి భద్రచలం మీదగా హైదరాబాద్ వెళ్తుండగా ఆమెను అరెస్ట్ చేసినట్లు ఓ ప్రచారం సైతం సాగింది. దీనిపై మావోయిస్టు పార్టీ స్పందించింది. కిషన్ జీ భార్య మైనా బాయ్ అరెస్ట్ కాలేదని స్పష్టం చేసింది. మావోయిస్టు ఉద్యమాన్ని నీరు గార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడింది.
దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. 2026, మార్చి నాటికి భారత్‌ను మావోయిస్టు రహిత దేశంగా మార్చేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొంది. ఆ క్రమంలో ఆపరేషన్ కగార్‌కు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది.
ఈ నేపథ్యంలో మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా ఉన్న దండకారణ్యంలో కూంబింగ్‌ను ముమ్మరం చేసింది. ఆ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లో పలు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు.ఇక పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం కొలువు తీరిన కొద్ది రోజులకే.. సుజాత భర్త మావోయిస్టు అగ్రనేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించిన సంగతి తెలిసిందే.

## హైదరాబాదీలకు శుభవార్త..

నుంచే హైదరాబాద్ మంచినీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.హైదరాబాద్ మంచినీటి కొరత తీర్చేందుకు గతంలో సిద్ధం చేసిన 15 టీఎంసీల ప్రతిపాదనలను 20 టీఎంసీలకు పెంచేలా నిర్ణయం తీసుకున్నారు. మంజీరా పైప్‌లైన్‌కు అదనంగా ప్రత్యామ్నాయ పైప్‌లైన్ నిర్మాణం చేయనున్నారు. జలమండలి ఆదాయ వ్యయాల నివేదికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వివరించారు. జలమండలి కొత్త ప్రాజెక్టులకు తక్కువ వడ్డీలతో రుణాలు తెచ్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మంజీరా నుంచి పాత పైప్ లైన్ పక్కనే కొత్త పైపులైన్ ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జల జీవన్ మిషన్ ద్వారా నిధులను తెచ్చుకోవడానికి వీలుగా ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. 25 ఏళ్ల భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ఇంటింటికీ తాగునీటితోపాటు సివరేజ్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. సివరేజ్ ప్లాన్‌పై కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రంగంలోకి మంత్రి సీతక్క..


**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్):**
గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో ఇవాళ(శుక్రవారం) భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (%జ=%)తో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. రేపటి నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు.
మీరు మారండి.. సమాజాన్ని మార్చుదాం.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం" అని డీడబ్ల్యూలకు మంత్రి సీతక్క ఉద్బోధించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయానికి బడి గంట మోగించిన తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటలకు బెల్ మోగించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా సంక్షేమ అధికారులు టీచర్లు ఆయాలతో సమావేశాలు నిర్వహించి లోటుపాట్లపై నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎక్కడ లోపాలు లేకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూళ్లను మించిపోయేలా పని చేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎల్కేజీ యూకేజీకి లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పాఠాలను బోధిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపా

## 6. 5 డిగ్రీలు

రాష్ట్రంలో చలి తీవ్రత మళ్లీ పెరుగుతోంది. మూడు రోజుల క్రితం వరకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14–20 డిగ్రీల మధ్య నమోదు కాగా... తాజాగా అవి సగానికి పడిపోయాయి. గురువారం పలు జిల్లాల్లో 10 డిగ్రీల లోపునకు రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అక్కడ 6.5 డిగ్రీలు నమోదు కాగా.. ఇదే జిల్లా తిర్యాణి మండలంలో 6.6 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కొహిర్‌లో 6.9, ఆదిలాబాద్ జిల్లా బేలలో 7.1, భీంపూర్‌లో 7.2, తలమడుగులో 8.5, పిప్పల్‌ధరిలో 8.8, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 7.3, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 7.5, కామారెడ్డి జిల్లా డొంగ్లిలో 8, నిర్మల్ జిల్లా పెంబిలో 8.5, మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్, సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో 9 డిగ్రీలు, మెదక్ జిల్లా నర్సాపూర్‌లో 9.1 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో 9.9, ములుగు జిల్లా మల్లంపల్లిలో 10.8, వరంగల్ జిల్లా చెన్నారావుపేటలో 11.1, జనగామ జిల్లా కేంద్రంలో 11.4, మహబూబ్‌నగర్ జిల్లా కొత్తగూడలో 11.4 డిగ్రీలు నమోదయ్యాయి. 15 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపు నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో 13 డిగ్రీలలోపు రికార్డు అయ్యాయి. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో సాధారణంకంటే 3–4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

### మణికొండలో సావిత్రిబాయి పూలే జయంతి

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:**
సావిత్రిబాయి పూలే ఆశయ సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరు శ్రమించాలని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంను మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి హాజరై మహిళ ఉపాధ్యాయురాలిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్, లక్ష్మిశ్రీ, ప్రధాన ఉపాధ్యాయులు దశరత్ నాయక్,మాజీ డైరెక్టర్ శ్రీరాములు,మాజీ డైరెక్టర్ నీలేష్,బాల్రె రెడ్డి ,శ్రావణ్ ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి..**
**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి..**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)**

సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం /తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి పర్యటించి యం.వి. పాలెంలో రూ. 66.10 లక్షలతో నిర్మించ నున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, యం.వి. పాలెం నుండి గోళ్ళపాడు వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కాచిరాజుగూడెం గ్రామంలో రూ. 18 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు రూ. 2 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో చింతపల్లి ఆరెకోడు తండ నుండి తిరుమలాయపాలెం బి.టి. రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత పాలకులు అప్పుల పాలు చేశారని, రాష్ట్ర అప్పులు ప్రతినెల చెల్లిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పేదల చిరకాల కోరిక సొంత ఇండ్లు ఉండాలని, ఆ కలను మన ఇందిరమ్మ రాజ్యం నెరవేరుస్తుందని, పాలేరు నియోజక వర్గానికి ఇండ్లు అధికంగా మంజూరు చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, సంక్రాంతి పండుగ నుంచి సాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అందిస్తామని అన్నారు. యం.వి. పాలెం గ్రామంలో కోటి రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని, పనులు ఇప్పటికే పూర్తి చేసి బిల్లులు అప్ లోడ్ చేశామని, రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత డ్రైయిన్ నిర్మాణం చేపడతామని అన్నారు. రాబోయే వర్షాకాలం లోపు గోల్లపాడు నుంచి యంవి పాలెం రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, కొత్తగూడెం నుంచి సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతూ మంత్రి వచ్చారని, అదేవిధంగా గత వరద సమయంలో వచ్చిన ఆపద మరోసారి రాకుండా 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఖమ్మం కలెక్టరేట్ లో రివ్యూ చేశారని, జూలై నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యతో సమాజంలో గొప్ప మార్పు..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**చదువు అనే ఆయుధంతో విద్యార్థులు అన్ని రంగాలలో పురోగతి సాధిస్తున్నారు...**
**మహిళాలకు అక్షరజ్ఞానం అందించిన మహానీయురాలు సావిత్రి బాయి పూలె .. కలెక్టర్**






**ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)**

మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలని, చదువనే ఆయుధంతో ఉన్నతంగా ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. శుక్రవారం ఖమ్మం స్థానిక మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్, మేయర్ లు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే, మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు.మహిళలు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించగలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు, సిబ్బందిని కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మావతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండు యాదగిరి, సిఎంఓ రాజశేఖర్, మన్సూర్, రవి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రి భాయి ఫూలే జయంతి వేడుకలు

**పెద్దపెల్లి జిల్లా /ముత్తారం డిసెంబర్ 3 /(అక్షరం న్యూస్):**

తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త రచయిత్రి శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున తహసిల్దార్ పి. సుమన్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనాటి సమాజంలో అన్ని వర్గాలకు చెందిన స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న అంధకార యుగంలో సావిత్రి బాయ్ పూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగావ్ గ్రామంలో జన్మించారనీ బాల్యం నుండే సహజాతంగా అబ్బిన పట్టుదల, జిజ్ఞాస వంటి గుణాలు భర్త జ్యోతిరావ్ పూలే సాహచర్యంలో మరింతగా వికాసం చెందాయి. మరాఠ ప్రాంతంలో పీష్వాల పాలన అంతమై, ఆంగ్లేయుల ఆధీనంలోకి వచ్చినా కూడా గ్రామాలలో ఆధిపత్య వర్గాల స్వభావం, పాలనా స్వరూపం మారలేదు. 1813 చార్టర్ చట్టము, 1835 మెకాలే విద్యా విధానంతో బ్రిటిష్ ప్రభుత్వం ఐరోపా విజ్ఞానం, శాస్త్రీయ విద్యల వ్యాప్తికి కృషి చేయడం ప్రారంభించారు అని తెలిపారు .ఈ కార్యక్రమములో నాయబ్ -తహశీల్దార్ షఫీ ,సీనియర్ సహాయకులు భవానీ ప్రసాద్తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్య ఖర్చుల కొరకు ఎల్ఓసి అందచేత

**జిల్లెల్లపల్లి వాసి కీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 1లక్ష ఎల్ వో సి మంజూరు.**

**పెద్దపల్లి జిల్లా /ముత్తారం జనవరి 3 /(అక్షరం న్యూస్):**

ముత్తారం మండలం జిల్లెలపల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజేశం గత కొంతకాలంగా కిడ్నీ సమస్య తో బాధపడుతూ ఇటీవలే హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ఆర్థిక సాయం కోరగా 1,00,000 రూపాయలు ఎల్ఓసి మంజూరు చేయగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒక లక్ష రూపాయలు మంజూరు చేయించి కుటుంబానికి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## తహసీల్దార్ పి. సుమన్, ఎస్సై గోపతి నరేష్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పనులు



**పెద్దపల్లి జిల్లా /ముత్తారం జనవరి 3 /(అక్షరం న్యూస్):**

ముత్తారం మండలంలోని మైదంబండ, పోతారం గ్రామాలలో జాతీయ రహదారి పనులకు శుక్రవారం తాసిల్దార్ సుమన్, ఎస్సై గోపతి నరేష్ ఆధ్వర్యంలో ట్రెంచ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుమన్ మాట్లాడుతూ జాతీయ రహదారికి రైతులందరూ సహకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూములు కోల్పోయిన రైతులకు భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తున్నారని కొంతమంది అభివృద్ధిని ఓర్వలేనివారు జాతీయ రహదారి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎటువంటి అపోహలు రైతులు నమ్మవద్దని భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా న్యాయం చేస్తామని తహసిల్దార్ సుమన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, ఆర్ఐ రాజబాబు, మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ అధికారులు, పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యమే కుటుంబ సంక్షేమం



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 03/ అక్షరం న్యూస్..**

శంకరపట్నం మండలం కన్నాపూర్-1,కొత్తగట్టు-1 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కవిత,స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ హాజరయ్యారు. శ్రావణ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలు స్మార్ట్ ఫోన్లు అతిగా వాడడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు.ప్రతి మంగళవారం, గురువారం పిహెచ్సిలో ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలన్నారు.40 సంవత్సరాల పైబడిన మహిళల్లో హిమగ్లోబిన్ శాతం లోపిస్తుందని, ముందస్తుగా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్యమే కుటుంబ సంపదన్నారు. కన్నాపూర్ అంగన్వాడి ఆవరణలో కరివేపాకు, కూరగాయల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు, హెల్త్ సూపర్వైజర్స్ అనిల్, సరోజిన, ఎం.ఎల్.హెచ్.పి.డాక్టర్లు శ్వేత, సన, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 03/ అక్షరం న్యూస్..**

శంకరపట్నం మండలం తాడికల్ జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో, హెచ్ఎం లక్ష్మీనారాయణ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రభాకర్,మెట్పల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం విష్ణు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి, బానిస విముక్తికి అహర్నిశలు పరితపించిన మాతృమూర్తి, నేటి బాలికలు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్నారు.మోడల్ స్కూల్లో పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జనవరి 3 / అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీ జాతులకు అక్షర గురువు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక మ్యాచ్ డైరెక్టర్ మురళి హారిక పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త అయినా జ్యోతిరావు పూలే వద్దా అక్షరాభ్యాసం చేసిన సావిత్రిబాయి పూలే అతి తక్కువ చదువులోనే ప్రపంచ జ్ఞానం తెలుసుకున్నారని వివక్ష మహిళలను అక్కున చేర్చుకొని చదువు నేర్పించే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఎదిగారని ఆమె కొని ఆడారు. అనంతరం అధ్యాపకురాళ్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నాగమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేకళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )**

జనవరి 03 : మండల కేంద్రంలో 112 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కులను చూసుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా27 మందికి సీఎం సహాయనిది చెక్కులను అందజేశారుకార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరామ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, తహసీల్దార్ మోహ్సిన్ ముల్తబ, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, కడారి రవి, ఎండి. బాషుమియా, నామాల బుచ్చయ్య, గౌరిగి రవి, శ్రావణ్ కుమార్, వడ్లకొండ శివప్రసాద్ పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన...

**రెండు కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 03 / అక్షరం టౌన్ న్యూస్ : -**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టారు. జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్ %డ% బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.....ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయల ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాము అని అన్నారు.గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారుజిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తాను, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందినిగత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి.. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు.

**జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ...**

జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా మరియు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది మరియు ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది మరియు బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుంది.

అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ మీట్‌లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 03 / అక్షరం న్యూస్**

శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ... నమ్మదగిన సమాచారం మేరకు శుక్ర వారం తేది: 03-01-2025 నాడు తెల్లవారు జామున జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి మరియు సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో యన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెక్కింగ్ చేస్తుండగా ఉదయం సుమారు 7:15 నిమిషాలకు సమయంలో హైదరాబాద్ నుండి ముంబై వైపు వెళ్తున్న ఒక కారు నెంబర్ ఎంహెచ్ 43 ఎక్స్ 4796 గల దానిని ఆపడానికి ప్రయత్నించగా అట్టి కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులు పట్టుకోన్నారు. 1) మహమ్మద్ అక్బర్ తండ్రి మహబూబ్, వయస్సు: 22 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసము శాంతినగర్, జహీరాబాద్. 2) మహమ్మద్ సల్మాన్ తండ్రి మహబూబ్ వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, నివాసం: శాంతినగర్, జహీరాబాద్. పారిపోయిన వారిలో వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్ లు ఉన్నారు. పై వ్యక్తులు నవాజ్ మరియు షబ్బీర్ ల ఆదేశానుసారం, వారు ఇచ్చిన మారుతి షిఫ్ట్ కార్ నెంబర్ ఎంహెచ్ 43 ఎక్స్ 4796 గలదానిలో ఒరిస్సా బోర్డర్ ఉండి 110 కిలోల ఎండు గంజాయిని తీసుకొని వస్తూ ఉండగా, నవాజ్ మరియు షబ్బీర్ ముందు సిల్వర్ కలర్ ఇన్నోవా కారులో సిగ్నల్ ఇస్తూ వెళ్తుండగా వారిని వెంబడిస్తూ ముంబైకి గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా మెగా వెహికిల్ చెక్కింగ్ నందు 110 కిలోల ఎండు గంజాయి, ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది అన్నారు. సీజ్ చేసిన గంజాయి 27-ప్యాకెట్లు, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 4-కిలోలు కలదు, పై వ్యక్తుల నుండి రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని, జహీరాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు



తరలించడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్- నాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, టీ-నాబ్ డియస్పి పుష్పన్ కుమార్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రసాద్ రావ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సామరస్యంగా.."హిందూ స్మశాన వాటిక స్థలం సమస్య పరిష్కారం"

**మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన.."రేజింతల్ గ్రామస్తులు"..!**

**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / జనవరి 03 /అక్షరం న్యూస్**

శతాబ్దాల కాలంనాటి హిందూ స్మశాన వాటిక కూల్చివేత ఘటనతో ఐదు రోజులుగా తీవ్ర ఉద్రిక్తత, అత్యంత వివాదాస్పద, జఠలమైన సమస్యను సామరస్యంగా, శాంతి యుతంగా సమస్యను పరిష్కరించుకొని మతసామరస్యానికి ప్రతికగా నిలిచారు సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామానికి చెందిన యువకులు, రైతులు, నాయకులు. రేజింతల్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కుతుభోద్దీన్, మరో వ్యక్తి డిసెంబర్ 29న గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1/1ఆ లో గల 2.32 ఎకరాల వ్యవసాయ భూమి వంశపార పర్యంగా వచ్చిందంటూ.. సర్వే నెంబర్ 1/1ఆ లోని హిందూ స్మశాన వాటికలో వందల సంఖ్యలో ఉన్న సమాధులను జేసీబీతో నేల మట్టం చేశారు. సమాధుల కూల్చివేత ఘటనను తెలుసుకున్న గ్రామస్తులు స్మశాన వాటిక స్థలం వద్దకు గ్రామ స్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లడంతో తీవ్ర ఉద్రి క్తత పరిస్థితి నెలకొంది. ఇరువురి వద్ద వాగ్వాదం నెలకొంది. గ్రామానికి చెందిన హిందూ సంఘాలు, యువకులు, అధికార, విపక్ష పార్టీకి చెందిన శ్రేణులు, రైతులు సంఘటన జరిగిన రోజే స్థానిక తహసిల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు వివాదాస్పద స్మశా న వాటిక స్థలం పై సర్వే చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ భూపా ల్, ఎస్సై చెల్లా రాజశేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సర్వేర్ లాల్ సింగ్, పోలీస్ ల సమక్షంలో సర్వే చేపట్టారు. సర్వే నెంబర్ 1/1ఆలో పట్టా దారుకు 2.32 ఎకరాలు రికార్డులో ఉండగా సర్వే చేపట్టిన అనంతరం పట్టాదారుకు ఉన్న వ్యవసాయ భూమి కంటే అదనంగా మరో 17/18 గుంటలు తేలినట్లు సర్వేర్ లాల్ సింగ్



రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎట్టకేలకు పట్టాదారు, ఫిర్యాదు చేసిన గ్రామస్తులు కలిసి సామరస్యంగా వివాదాస్పద స్మశాన వాటిక స్థలం పరిష్కారం అవడంతో సమస్య కొలిక్కి వచ్చిం ది. రెవెన్యూ అధికారులు 2.32 ఎకరాల మేర వ్యవ సాయ భూమిని కొలతలు చేపట్టి పట్టాదారుకు అవ సరమైన భూమిని చూపించి సమస్యను పరిష్కరిం చారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు, రైతులు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సర్వే చేపట్టిన వివరాలను రెవెన్యూ, పోలీస్ అధికా రులకు అందజేశారు.

## శాంతి భద్రతలే పోలీసుల లక్ష్యం : జహీరాబాద్ డీఎస్పీ

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 03 /అక్షరం న్యూస్**

ఝరాసంగం : ప్రజల భద్రత కోసమే జిల్లా ఎస్పీ చెన్నూరి రమేష్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని చిలేపల్లి తండాలో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని 100 మంది పోలీస్ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీ నిర్వహించారు. సుమారు 50 ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రత పరిరక్షణ కోసమే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గతంలో గంజాయి కేసులు దొరకడం ద్వారా జిల్లాలో ఎక్కడైనా కేసులు నమోదైతే చిలెపల్లి తండా పేరు చెబుతున్నారన్నారు. గంజాయి సాగు చేయడం, రవాణా చేయడం నిల్వ ఉంచడం కానీ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులతోపాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, పథకాలు నిలిచి పోతాయన్నారు. గంజాయి సాగు చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, స్థానిక ఎస్సై నరేష్, వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైలు రాజేందర్ రెడ్డి, నారాయణ, రాజశేఖర్, ప్రసాద్ రావు, ఏఎస్ఐలు గంగయ్య, మల్లేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పీవీకే 5 ఇంక్లైంన్ లో విధుల్లో చేరిన మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

**ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్.**

**భద్రాద్రి కొత్తగూడెం / సింగరేణి / జనవరి 03 / అక్షరం న్యూస్:**

సింగరేణి నిర్వహించిన ఎక్సటర్నల్ రిక్రూట్మెంట్ లో సెలెక్ట్ అయిన మహిళా అండర్ మేనేజర్ ట్రైనీ లు, జె ఎం ఈ టీ ట్రైనీ లు, ఈ %డ%, ఎం సూపర్ వైజర్లు, టెక్నీషియన్స్ సుమారు 15మంది మహిళా ఉద్యోగులు పీవీకే 5మైన్ నందు విధుల్లో చేరినారు. వారికీ అన్ని సౌకర్యాలతో కూడిన రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ , ఐ ఎన్ టీ యు సి తరపున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. దీనిపై స్పందించిన మేనేజర్ త్వరలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిస్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, సైమన్ బ్రాంచి సెక్రటరి,చిలక రాజయ్య, కనకారావు, సాయి ప్రసాద్, వల్లాలసంబమూర్తి, బాలు, బోరింగ్ శంకర్ , శంకర్ ,సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగేశ్వరావు, హరియా, భూక్య శ్రీరామ్, సందీప్, అరుణ్, కొమ్ము సాంబయ్య, శ్రీకాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు..



## జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాల్గొన్న ఎంపీ ఆర్ఆర్ఆర్, ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ...**







**భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / జనవరి 03 / అక్షరం న్యూస్: -**

కొత్తగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఘనస్వాగతం పలికారు. సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభం, పాల్వంచలో చేపట్టిన లింక్ రోడ్స్ శంకుస్థాపన, శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల లో రైఫిల్ షూటింగ్, చాతకొండ బేటాలియన్ బిటి రోడ్డు, శ్రీ శక్తి మహిళా క్యాంటిన్, రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో నాగా సీతారాములు తో పాటుగా రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్,సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఓలంపియాడ్, లొకేషన్ పోటీలు



**చొప్పదండి/ కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )**

గురువారం రోజున చొప్పదండి లోని మండల వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల భాష యందు ఇంగ్లీష్ ఒలంపియాడ్, లొకేషన్ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచం ఒక కు గ్రామంగా మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అనేటువంటిది అత్యవసరమైనదని తెలియజేశారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ యందు చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల నుంచి శ్రీ రుత్విక్,కైరునిస కదండి బాలికల ఉన్నత పాఠశాల నుంచి భవ్య శ్రీ కావ్య. మోడల్ స్కూల్ నుంచి గౌతమ్, కేజీబీవీ నుంచి రమ్య మరియు మను శ్రీ మొదటి మరియు ద్వితీయ స్థానములకు ఎంపికయ్యారు.వీరు జిల్లాస్థాయిలో జరుగే పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమమునకు ఇ. ల్.టీ. సి. కన్వీనర్ శ్రీ సత్యనారాయణ మూర్తి,మండలంలోని ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద, సుధారాణి పాల్గొన్నారు. అదేవిదంగా ఈరోజు తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం %ఱ%సందర్బంగా ఇ. ల్. టీ. సి. వారు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఆంగ్లం ఉపాధ్యాయ్యినీలు శ్రీమతి శారద, సుధారాణి లను శాలువాతో సత్కరించారు.

## మైనారిటీ గురుకులంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్ష రంన్యూస్:**

మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఘనంగా వేడుకలను ని ర్వహించారుఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ ఉపాధ్యాయులతో కలిసి ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం పాఠశాలలో విధు లు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయుల కు శాలువా పూలమాలతో ఘనంగా సత్క రించారు.విద్యార్థులకుసావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారుఈ కార్యక్ర మంలో ఎస్ఎల్సి బాలరాజ్ ఉపాధ్యాయు లు మంజుర్ ఖాన్ ప్రవీణ్ కుమార్ ఖాజా నాగరాజు దత్తాత్రేయనవీన్ కుమార్ శివ ప్ర సాద్ ఫర్హాన రిజ్వన శ్రీదేవి అనురాధ బాల మనీసయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొ న్నారు

## కన్నె స్వామి దుంపేటి కొండయ్య నివాసం వద్ద వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**చొప్పదండి /కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర-మణికంఠ ఆలయ సమీపంలోని శాంతి నగర్ లోని కన్నె స్వామి దుంపేటి కొండయ్య నివాసం వద్ద అయ్యప్ప పడిపూజ కార్యక్రమంని ఘనంగా జరిపారు.అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించడం నిర్వహించారు.అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు పాడిన అయ్యప్ప పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో పడిపూజ ప్రాంగణం మార్మోగింది.అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు, భక్తులకు బిక్షను ఏర్పాటు చేయడం చేశారు. ఈ పూజల్లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి - సాంబయ్య, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు,తదితరులు ఉన్నారు.



# సావిత్రి భాయి పూలే ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3.** సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరి నాయక్ లు అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓసి క్లబ్ ఆవరణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమల సమర్పించి ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి' అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు. శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలి, అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి. స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారని అన్నారు. 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని అన్నారు. అనాధ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారని వారి త్యాగం స్లాగనీయమని కొనియాడారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు శ్రీకారం చుట్టిన గొప్ప సంఘ సేవకురాలని కొని ఆడారు. భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి అని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ వెంకన్న మందుల మహేందర్, మచ్చ వెంకన్న, రాజు, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలానూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సావిత్రిబాయి జయంతి ఉత్సవం మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . జిల్లా పరిషత్ పాఠశాల ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు పాఠశాల విద్యార్థినిలు అశ్విత, శ్రావ్య శ్రీ, అక్షిత మరియు శ్రీనిధి లు సావిత్రిబాయి వేషధారణలో రావడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా వక్తలు అందరూ సావిత్రిబాయి సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి ఏసుదాసు మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తి పొందాలి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మాటూరి రత్నం , ఆల్ ఇండియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శంకర్ , పి ఎస్ హెచ్ ఎమ్ లక్ష్మణ స్వామి , గ్రామ పెద్దలు సామ శంకర్ , దొడ్డే శంకర్, సాత్తురి అనిల్, పూరెల్ల స్వప్న, జీదుల పాపయ్య , పాత్రికేయ మిత్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గోదావరిఖని జిల్లా పరిష్మత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపన్యాసం రాత పరీక్షల పోటీలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీషు ఒలింపియాడ్ ( రాత పరీక్ష ), ఎలక్యూషన్ ( ఉపన్యాసం) పోటీలు శుక్రవారం నిర్వహించినట్లు ( ఎల్ట) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వ్యవస్థాపకులు గడ్డం జగదీశ్వర్ తెలిపారు. ఎనిమిది, తొమ్మిది చదువుతున్న విద్యార్థులకు ఆంగ్లం నైపుణ్యాన్ని, కమ్యూనికేషన్ సామర్థ్యాలు పెంపొందించేందుకు ఈ ఒలింపియాడ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గోదావరిఖనిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం మండల విద్యాధికారి జి. చంద్రయ్య, బాలికల ఉన్నత పాఠశాల హెచ్.ఎం. జీ. మల్లేశం సీల్డ్ కవర్ నుండి ప్రశ్నపత్రాలు ఆవిష్కరించారు. ఎం. ఇ. ఒ. మాట్లాడుతూ ఎల్త నిర్వహిస్తున్న ఈ పోటీలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచుకొనుటకు మంచి అవకాశం అని తెలిపారు. ఉపన్యాస పోటీలకు సోషల్ మీడియా ప్రభావం, విద్య యొక్క ప్రాదాన్యత, భూమాత ప్రాదాన్యత, నీవే ప్రదానివైతే, అనే అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించినందులకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లం ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, కోఆర్డినేటర్ లక్ష్మన్, రమాదేవి, అరుంధతి, సునీత, సుభద్ర, రాజమౌళి, వెంకటరాజం పాల్గొన్నారు. ఎల్ట వ్యవస్థాపకులు జగదీశ్వర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 18 వ తేదీన, రాష్ట్రస్థాయిలో 31 వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను జిల్లా స్థాయికి సన్నద్ధం చేయాలని ఆంగ్లం ఉపాధ్యాయులను కోరారు. జిల్లాకు ఎంపికైన విద్యార్థులు ఉపన్యాస విభాగంలో ప్రథమ స్థానం బి . మాధవన్ బాలికల ఉన్నత పాఠశాల గోదావరిఖని, ద్వితీయ స్థానం పీ. హర్షిత విలేజ్ రామగుండం, ఒలింపియాడ్ ప్రథమ లో కే . మహాలక్ష్మి, జనగాం ఉన్నత పాఠశాల, ద్వితీయ డి. అనిరుద్ వర్ధన్ విలేజ్ రామగుండం జిల్లాస్థాయి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ఎం . ఈ.ఓ. చంద్రయ్య, హెచ్.ఎం. మల్లేశం మెమోంటోస్, సర్టిఫికెట్లు , అందజేసినట్లు తెలిపారు. ఈ పోటీలు జిల్లా విద్యాధికారి ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పూలే దంపతుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**: సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, జనవరి 3:** మహాత్మ జ్యోతిబా పూలే, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకం అని, మనమంతా వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకొని టాక్స్ ఫిల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో చల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్షల్ దుర్గం నగేష్ , చల్లూరి శ్రీనివాస్ తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. దవిద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావం తులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం ప్రకాష్, టాక్స్ పిల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయ ఉద్యోగి జిమ్మిడి చంద్రశేఖర్, మహిళ ఉద్యోగులు వాసంతి, రవళి , నికిత తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యాలను చేరుకోవాలంటే ఇంగ్లీష్ భాష ప్రావీణ్యం ఎంతో అవసరం ఎంఈఓ



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్)**

ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యార్థులకు ఆంగ్ల ఒలంపియాడ్ పోటీలను జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం పద్మ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతతో పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండలవి విద్యాధికారి రమేష్ ఆదరయ్యారు పోటీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఓదెల విద్యార్థులు ప్రతిభను చాటారు ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ అనంతరం ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తన లక్ష్యాలను చేరుకోవాలంటే ఇంగ్లీష్ భాష ప్రావిత్యం ఎంతో అవసరమని అన్నారు అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అనుకున్న శిఖరాలకు చేరాలంటే క్రమశిక్షణ తో చదివే ముఖ్యమని అన్నారు పట్టుదలతోటే సాధించగలుగుతారని అన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పద్మ మాట్లాడుతూ ఇటువంటి ప్రోగ్రామ్లలో పాల్గొనడం వలన మీకు లాంగ్వేజ్ స్కిల్స్ మరియు గ్రామర్ పెంపొందుతుంది. అదేవిధంగా భవిష్యత్తులో ఇంగ్లీష్ యొక్క ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఆంగ్ల ఉపన్యాస పోటీలలో ఎం తరుణ్ తొమ్మిదవ తరగతి జడ్పిహెచ్ఎస్ ఓదెల విద్యార్థి ప్రథమ బహుమతి పొందాడు. మరియు ఆంగ్ల రాత పరీక్షలో డి సహస్ర 8వ తరగతి విద్యార్థిని ద్వితీయ బహుమతి పొందినది. వీరిద్దరూ ఈనెల 18వ తారీకు పెద్ద పెల్లి లో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు, ఓదెల మండల ఎల్తా కన్వీనర్ బి శోభారాణి, కో కన్వీనర్ శ్రీనివాస్, మొండయ్య మరియు ఆంగ్ల ఉపాధ్యాయుడు జానీ ఉపాధ్యాయులు అభినందించారు

## సుధా మేడంకు శుభాకాంక్షలు

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3**



సుధా మేడం కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా బాలు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయ పాఠశాలలో ప్రముఖ విద్యావేత్త మహర్షి స్కూల్ కరెస్పాండెంట్, మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి సుధా అర్జున్ రెడ్డిని కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు భావి భారత పౌరులుగా తీర్చి దిద్దటానికి తన వంతు ఎంతగానో చొరవ తీసుకొని బాగ శ్రమించి మంచి నాణ్యతమైన విద్యను అందిస్తున్నందుకు ప్రత్యక్షంగా అభినందించారు. అలాగే ఈ స్కూల్ లో చదువుతున్న పిల్లలందరికీ బంగారు బాటలు వేయటానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు.

## 9న జరుగు డిమాండ్స్ డేను జయప్రదం చేయండి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3.**

దేశవ్యాప్తంగా రైతాంగ ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయు కె ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య పిలుపునిచ్చారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పంట కు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైనాడని ఆరోపించారు. ఢిల్లీ రైతాంగ మహత్తర పోరాట తర్వాత ఉపసంహరించుకున్న నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలకు పూనుకోవటం దేశ రైతాంగాన్ని అవమానపరచటమేనని అన్నారు. ఈ పోరాటంలో 125 మంది రైతులు అమరులైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాగు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, సమగ్ర రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు 200 రోజులు నిర్వహిస్తూ రోజుకు ఆరువందల వేతనం అందించాల అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేస్తూ పోడు భూములకు పట్టాలిఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, 10 ఎకరాల సాగు రైతులందరికీ ఇవ్వాలని అన్నారు. డిమాండ్ డే ను విస్తృతంగా ప్రచారం చేసి ఈనెల 9న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గలిగే పెంటయ్య, సురేష్, వెంకన్న సైదులు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే ప్రాధాన్యత



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3**

ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే ప్రాధాన్యత ఇస్తామని, దానికి అనుగుణంగానే అభివృద్ధి పనులు చేపడతామని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు రామచంద్రపురం కాలనీలో సీసీ రోడ్డు పనులకు శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ఇస్తామని, దానికి అనుగుణంగానే అభివృద్ధి పనులు చేయడమే తమలక్షమన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డ్ కౌన్సిలర్లు దండే బోయిన బుజ్జి వెంకన్న, పోతరాజు, నిమ్మల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అంబాల లక్ష్మయ్య, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేకున్నా వైద్యం చేస్తున్న ఆస్పత్రిని సీజ్



**భద్రాద్రి జిల్లా/ చించుపల్లి/ జనవరి.03/అక్షరం న్యూస్:**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశాలు మేరకు.... ప్రోగ్రాం అఫీసర్ డా.ఎం.మధువరన్ మరియు డిప్యూటీ డేమో ఫైజ్ మొహిఉద్దీన్ శుక్రవారం కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిని సందర్శించారు . అక్కడి ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం వైద్యుడు లేకున్నా... అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తు ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు గుర్తించి అట్టి ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రయివేట్ ఆసుపత్రులు కానీ రక్త పరీక్ష కేంద్రాల్లో అర్హతలు లేని వారు వైద్యం చేసినా, పరీక్షలు నిర్వహించినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయివేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం అన్ని అనుమతులు కలిగి ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో వి.హరి పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు ఆదర్శం

### సావిత్రిబాయి పూలే జీవితం

ఎంఈఓ సి. శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి జనవరి 3 (అక్షరం న్యూస్)**
సావిత్రిబాయి పూలే జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని మండల విద్యాధికారి సి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ,ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మరియు మహిళా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న గోలివాడ చంద్రకళ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతి నందు శ్రీమతి సావిత్రి బాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలు బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సావిత్రీ బాయి పూలే చేఅఇన సేవలనుగుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ రాష్ట్ర ప్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రతిభ పురస్కారాల కమిటీ చైర్మన్ మణి మంజరి చేతుల మీదుగా మహిళలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజకవర్గంలో మహిళా సాధికారత, మహిళ అభ్యుదయం కోసం కృషి చేస్తున్న గోలివాడ చంద్రకళను ప్రత్యేకంగా అభినందించి, చంద్రకళ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేశారు.

## మహిళా వివక్షత సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన భారతదేశపు తొలి పంతులమ్మ సావిత్రిబాయి పూలే..!

**బిజెపి రామగుండంలి ఇంచార్జీ కందుల సంధ్యారాణి.**

**జీడికే -1-3 ఇంక్లైన్ మైన్ మీద సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి..**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి బీసీ అసోసియేషన్ పిట్ సెక్రటరీ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలకి ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ లిశ్రీమతి కందుల సంధ్యారాణిలి హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.కందుల సంధ్యారాణి గారు మాట్లాడుతూ.సావిత్రిబాయి పూలే గారి విశేషాలు మరియు సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు..మహిళా వివక్షతపై, సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన భారతదేశపు తొలి పంతులమ్మ సావిత్రీబాయి పూలే అన్నారు.వారు మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం అన్నారు. సావిత్రిబాయి పూలే గారు చూపిన దారిలో నడవడమే మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే మార్గం అన్నారు.విద్య ద్వారా ఆర్థిక, సామాజిక ప్రగతిని సాధించవచ్చు అని, అందరూ కలిసికట్టుగా పని చేసి మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లాలన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి గారు, కోశాధికారి పూట్ల దేవాచారి గారు, గని మేనేజర్ డీ. రమేష్ గారు, ఇతర అధికారులు, అన్నీ యూనియన్ల పిట్ సెక్రటరీలు, బీసీ సంఘం ప్రముఖులు చెన్న సతీష్, మానాల శ్రీనివాస్, పెర్క మహేందర్, ఇక్బాల్ షరీఫ్, జనగామ రాయలింగు, అంకులు, స్వప్న,కోమల మహేష్ ,మచ్చ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే నేటి తరానికి స్ఫూర్తి దాయకం ఆదర్శ ముదిరాజ్ సంఘం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**
సావిత్రిబాయి పూలే నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆదర్శం ముదిరాజ్ సంఘం సభ్యులు అన్నారు.చదువుల తల్లి భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి జయంతి పురస్కరించుకొని నామాపూర్ ఆదర్శ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలోనే మహిళలు పురుషులతో సమానంగా ఉండాలని సావిత్రిబాయి పోరాడినట్లు తెలిపారు.బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితమంతా పనిచేసిన జ్యోతీరావ్ పూలే తరహాలోనే.. సావిత్రీబాయి సైతం మహిళల కోసం పని చేశారని కొనియాడారు.జనవరి 3 పురస్కరించుకొని సావిత్రి బాయి పూలె జన్మదిననికి ప్రత్యేకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్గం సిఫారసు చేసి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసారు ముదిరాజ్ సంఘాల తరపున హృదయపూర్వక ధన్యాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చీకోటి నర్సయ్య ,



ఉపాధ్యక్షుడు, నిమ్మల చంద్రం, కోశాధికారి నిమ్మల రాజు ,యూత్ ప్రెసిడెంట్ చీకోటి శేఖర్ గొడుగు శేఖర్,మండల అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్, ఉపాధ్యక్షుడు గొడుగు శంకర్, సహాయ కార్యదర్శి, గీస బిక్షపతి, సహాయ కార్యదర్శి రంజాన్ రమేష్, జిల్లా నాయకులు పిట్ల విట్టల్, ముస్తాబాద్ పట్టణ గ్రామ శాఖ ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ పుల్లూరు రవి, స్థానిక ముస్తాబాద్ టౌన్ ఎస్ఐ గణేష్ , రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ముస్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంజాన్ నరేష్, నామ పూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గన్నే భాను, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాడేపు కొమురయ్య, గూడెం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, గూడెం కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లం, నామాపూర్ ఆదర్శ ముదిరాజ్ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు చీకట్లో శ్రీనివాస్ చీకోడ్ చిన్న నర్సింలు, నిమ్మల రాజు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓ సేవలు ప్రశాసనీయం

### -ఇకముందు అలాగనే కొనసాగాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3**
జిల్లా పౌరసంబంధాల అధికారి సేవలు ప్రశంసనీయమని, ఇకముందు అలాగనే కొనసాగాలని జర్నలిస్టులు ఆశ వ్యక్తం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయంలో గల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ కు సీనియర్ జర్నలిస్టు అక్షరం పేపర్ బ్యూరో ఇంచార్జ్ కటుకూరి ప్రసాద్, ప్రజా జ్యోతి పట్టణ విలేఖరి అంబాల కుమారస్వామి, తొలి సమయం పట్టణ విలేఖరి శ్రీనివాసులు కలిసి బొకే, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము జిల్లా పౌర సంబంధాల అధికారిగా విధులు చేపట్టి నాటినుండి సార్వత్రిక ఎన్నికల్లో, ఫలితాల వెలువడినప్పుడు ఎప్పటికప్పుడు తాజా వార్తలు ప్రచురించడంలో ఎంతగానో ఎంతగానో కృషి చేశారని కొనియాడరు. ఈ నూతన సంవత్సరంలో జిల్లాలో త్వరలోనే జరగనున్న స్థానిక ఎన్నికల్లో వార్తలు ప్రచురించడంలో ముందుంటారని ఆశ బా వ్యక్తం చేశారు. తాము సౌమ్యులుగా, ఎప్పుడు చిరునవ్వుతో తమ వద్దకు వచ్చే పాత్రికేయులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ, వారిని ప్రేమతో స్వాగతం పలుకుతూ వారికి ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని సావదనంగా వింటూ, ఎప్పటికప్పుడు నివృతి చేస్తూ, వాటి



పరిష్కరించడంలో ఎంతగానో సహకరిస్తారని అన్నారు. తమ సేవలు ఎల్లవేళలా పాత్రికేయ మిత్రులకు ఈ విధంగానే కొనసాగాలని, తాము ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. జిల్లాలో నిత్యం పాలకుల, ప్రజా ప్రతినిధుల, అధికారుల వార్తలు ఎప్పటికప్పుడు అందిస్తూ తాము చేస్తున్న సేవలు ఉండాలని అన్నారు.

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 సంవత్సర నూతన డైరీ ఆవిష్కరించిన ఏసీపీ మడత రమేష్, సిఐ ఇంద్ర సేన రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్ టి పి స**
**జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
2025 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త ఉత్తేజాన్ని ఏర్పరుచుకోవాలని, అనుకున్న పనులన్నీ సకాలంలో జరగాలని రామగుండం కమిషనరేట్ లోని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలోని వారి ఛాంబర్లో ఏసిపి మడత రమేష్, మరియు ఖని 1టౌన్ సిఐ గురువారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ముద్రించిన 2025 డైరీని మద్దెల దినేష్ అధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగిందన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజలకు మంచి జరగలని, మంచి సమాజం కోసం పాటు పడుతున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా అనాధలకు అభాగ్యులకు, నిరాశ్రయులకు నిరంతరం సేవ చేయడం గొప్ప విషయమని సమాజంలో ప్రజలకు అండగా నిలవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వారన్నారు. ఇంకా ఈ డైరీ ఆవిష్కరణలో స్వచ్ఛంధ సంస్థల ఐక్య వేదిక నిర్వాహకులు అధ్యక్షులు మంచికట్ల దయాకర్, ఉపాధ్యక్షులు చంద్రకళ, కంది సుజాత, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు రరేణికుంట్ల నరేంద్ర, నవీన్ కుమార్, గంగరపు సురేష్, కొమ్మ చందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**
.మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే అని అన్నారు. తొలి మహిళా గురువుగా బాలికల చదువుకు శ్రీకారం చుట్టిన సావిత్రీబాయి పూలే నేటితరం మహిళా లోకానికి ఆదర్శమనికొనియాడారు మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు ఈ కార్యక్రమం లో బీ సి స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు




## గూడెం గ్రామంలో సావిత్రి బాయి జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**
మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి..సావిత్రి బాయి అని కొనియాడారు అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు.ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారుసామాజిక అసమానతలపై తిరుగుబాటు చేసిన పోరాటశీలిఅని అన్నారు. పాఠశాల పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో ,బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య , మహిళా నాయకురాలు ఏకలవ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర సావిత్రి ,గూడెం మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు, మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్,మహిళలు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్‌పై చర్యలు........

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత)బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల



ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

### గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ.
### మాట ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం.
### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..

**పెద్దపల్లి రూరల్ జనవరి 3 అక్షరం న్యూస్**
అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి మండలం కాపులపల్లి నుండి గోపయ్యపల్లి వరకు రూ.1కోటి తో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు.

గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ చేస్తున్నామని అన్నారు. అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లించామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. గత 10ఏళ్ళ పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినా ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళు_న్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పేదలు, రైతుల కోసం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న 4 ఏళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, డిఈఈ శంకరయ్య,



మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, విండో ఛైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, నాయకులు ఎడెల్లి శంకర్, నూగిల్ల మల్లయ్య, గోపు శ్రీనివాస్, మందల సత్యనారాయణ రెడ్డి, కళబోయిన మహేందర్, యాంజాని మహేందర్, చొక్కయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.ఆధునిక డిజైన్లలో బట్టలను కుట్టేందుకు నైపుణ్యాభివృద్ధి కోసం మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్థాం. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారు...ముస్లిం సోదరిమణులకు పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లను ముస్లిం సోదరులతో కలిసి గౌరవ పెద్దపల్లి శాసనసభ్యుల. చింతకుంట విజయరమణ రావు అందించారు.ముందుగా పెద్దపల్లి ఎడ్యుకేషన్ సొసైటీ వారి శిక్షణ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గారు సందర్శించారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారిని సొసైటీ వారు, మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన డిజైన్లలో బట్టలను తయారు చేయడం ఎంతో అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా దుస్తులను వివిధ డిజైన్లలో తయారు చేసేందుకు ప్రత్యేక డిజైనర్ ను నియమిస్తానని చెప్పారు. ఇందుకోసం శిక్షణ తీసుకునేందుకు పట్టుదల, ఉత్సాహం మహిళలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు మున్సిపల్ కౌన్సిలర్లు నూగుళ్ళ మల్లన్న, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, అమరేష్, సయ్యద్ మస్రథ్ మరియు పెద్దపల్లి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం నాయకులు, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## నేత్ర అవయవ శరీర దానం మానవ మనుగడకు మహోపకారం

### సదాశయ పిలుపు



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్)**
.. ఓదెల మండలం లోని హరిపురం గ్రామని కి చెందినకునరపు ఐలమ్మ 11వ రోజు సందర్భంగా కుమారులు ఐలయ్య- అరుణ.మల్లయ్య-రజిత కోరిక మేరకు ,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ శరీర దానాలపై జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి అవగాహన కల్పించారు. కోట్ల రూపాయలు పెట్టినా దొరకని మానవ సంజీవినీలు , బాధితులకు వెలుగులు నింపే నేత్రాలు, అవయవాలు మరియు దేహాలను మట్టిలో మరణానంతరం కలపకూడదని కాల్చి బూడిద చేయకూడదని అవగాహన కల్పించగా, 35 మందిముందుకు రావడం జరిగింది. ముందుకు వచ్చిన వారందరికీ ఓదెల. మాజీ జెడ్పిటిసి గంట రాములు చేతులమీదుగా.డోనర్ కార్డ్స్ అందించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మెరుగు భేష్మాచారి సదాశయ ఫౌండేషన్ ఓదెల బాధ్యులు క్యాతం మల్లేశం పాల్గొన్నారు .నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన వారిని సదాశయ ఫౌండేషన్ ,సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి , ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి డాక్టర్ యం .భీష్మాచారి,ప్రచార కార్యదర్శి కె.వాసు, యల్.చంద్రమౌళి. రైతు సంఘం నాయకులు మల్లయ్య అభినందించారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కరపత్రాల పంపిణీ- సిఐటియు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానించారని అహంకార పూరిత చర్యలను ఖండిస్తూ శుక్రవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లోని లేబర్ అడ్డాలోనూ, హమాలి కార్మికులలో మరియు ఎల్ఐసి ఉద్యోగులలో కరపత్రాలు పంచి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అమిత్ షా అహంకార పూరిత మాటలు కేవలం ఆయనకు సంబంధించినదే కాదు. వారి మాతృ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించిన అంబేద్కర్ను కించపరచడం అందులో భాగమే. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం వారి సిద్ధాంతం అమలుకు ఆటంకంగా ఉంది. కాబట్టి రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే కార్యక్రమం చేయడంతో పాటు అంబేద్కర్ను అవమానించడం వారికి రివాజుగా మారి ంది. అమిత్ షా లాంటి వారే ఇలాంటి చర్యలకు పాల్పడితే కింది స్థాయిలో ఉన్న కార్యక ర్తలు మరింత రెచ్చిపోయి అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడం, అవమానపరచడం జరుగుతుంది. అందుకే కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి. లేదంటే నరేంద్ర మోడీ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. అలాగే ఎల్ఐసి ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి గార్లతో పాటు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్,రవి కాంత్ గారలు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన



**కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా**
శేరిలింగంపల్లి జనవరి 3 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని (2025) పురస్కరించుకుని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, సంతోషం, సంపద, ఆరోగ్యం, గౌరవం, శాంతి ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి, కటకం రాము, నారాయణ, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ కల్ పాఠశాలలో సావిత్రి బాయి జయంతి వేడుకలు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**
సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యా య దినోత్సవంగా ప్రకటించిన సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ముస్తాబాద్ మండ లం బంధన్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా అమే చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా పధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణిచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయి ఆశయాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు, మహిళ ఉపాధ్యాయులను పూల బొకెలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని

### మహిళా ఉపాధ్యాయునిలకు సన్మానం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం అవును ర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు శారద, సువర్ణ, కవిత, పద్మలత, దీప్తి, . కవిత, శ్రీలత, అనురాధ మొదలగు మహిళా ఉపాధ్యాయులను శాలువా లతో సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం హర్ష నియమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి సోలార్ ప్లాంట్‌లో భారీ మంటలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 జిల్లా అక్షరం న్యూస్**

రాజీవ్ రహదారి పక్కనగల రామగుండం ఎన్టిపిసి కి చెందిన 10 మెగావట్ల సోలార్ ప్లాంట్ కంట్రోల్ రూమ్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల భారిగా మంటలు చెలరేగాయి. శుక్రవారం ఉదయం సోలార్ ప్లాంట్ కు చెందిన కంట్రోల్ రూమ్ లో గల బ్యాటరీల వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి ఒకేసారి భారీ ఎత్తున పొగలతో మంటలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే స్థానిక సిఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుట హుటి న చేరుకొని మంటలను ఆర్పి వేశారు. రాజు రహదారి పక్క నుంచి సాలపల్లి వరకు విస్తరించిన ఈ 10 మెగావాట్ల సోలార్ పవర్ స్టేషన్ లో ఇదే మొదటిసారి మంటలు చెలరేగడం. ఈ ప్లాంట్ సమీపంలోనే శాలపల్లి రోడ్డులో హొటల్స్ పెద్ద పెద్ద బిల్డింగ్స్ నివాస స్థలాలు అపార్ట్మెంట్స్ ఉండడంతో ఈ మంటలు చెలరేగడంతో వారు ఆందోళనకు గురయ్యారు. కాగా కాలనీ సమీపంలోనే గల సోలార్ ప్లాంట్ నుండి భారీ ఎత్తున మంటలు చెలరేగడంతో కాలనీవాసులు భయాందోళనకు గురి అయ్యారు, సోలార్ ప్లాంట్ కంట్రోల్ రూమ్ లో మంటలు రావడంతో కొద్దిసేపు విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు. షాట్ సర్క్యూట్తో ఎలాంటి నష్టం జరగలేదు. ఎన్టిపిసి సోలార్ ప్లాంట్ లో శుక్రవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగిన అగ్నిప్రమాదం వల్ల ఎలాంటి నష్టం వాటిల్ల లేదని ఎన్ టి పి సి అధికార ప్రతినిధి తెలిపారు, షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో వెంటనే సిఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి మంటలను ఆర్పి వేశారని తెలిపారు.



## చెక్కు అందచేత

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సెస్ కార్యాలయంలో ఇటీవలే అవునూర్ గ్రామంలో 13 గొర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో గొర్రెల యజమాని బత్తుల మల్లేశం కు రు 91 వేల రూపాయలు చెక్కు ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ విష్ణు తేజ ,మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ పద్మారెడ్డి, గ్రామస్తులు సెస్ సిబ్బంది పాల్గొన్నారు

## సీనియర్ ఉపాధ్యాయిని బేబీ రాణికి ఘన సన్మానం



**జ్యోతి నగర్ఎన్టిపిసి, జనవరి 3: పెద్దపల్లి జిల్లాఅక్షరం న్యూస్**

సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ యుపిఎస్ దుర్గయ్య పల్లి పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయురాలు బేబీ రాణి మెడలో పూలమాల వేసి శాలువాతో ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ మాట్లాడుతూ బేబీ రాణి టీచర్ నిస్వార్థంగా అంకిత భావంతో పేద విద్యార్థులకు విద్యను అందించారని అన్నారు. విరామం లేకుండా తన ఆరోగ్యం పట్ల శ్రద్ధను మరచి నిరంతరాయంగా విద్యార్థులకు విద్యను అందించడంలో ముందుంటున్నారని కొని ఆడారు. గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజకవర్గంలో మహిళా సాధికారత, మహిళ అభ్యుదయం కోసం కృషి చేస్తున్న బేబీ రాణి టీచర్ ను ప్రత్యేకంగా సమతా ఫౌండేషన్ తరపున అభినందిస్తున్నామన్నారు. వారు ఆయురారోగ్యాలతో ఉంటూ ఎల్లప్పుడూ ఇలాగే వారి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత బేబీ రాణి టీచర్ మాట్లాడుతూ తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించానని సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని వారిని ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల స్థాయిలో అందరూ ఆదర్శ భావాలు నేర్చుకోవాలని పాఠశాలలో వారి జన్మదినాన్ని జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని పేర్కొన్నారు. నా సేవలను గుర్తించి సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, ఉట్నూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 03(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ సావిత్రి బాయి జీవితం సమాజానికి ఆదర్శమని, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. పీడిత ప్రజల, స్త్రీల విద్య కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, నాయకులు డ్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి, గజ్జల రమేష్, జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, వల్లేపు మహేందర్, బుసుమల్ల రాజు, మోడల్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే కు ఘన నివాళి..

### మహిళల చదువులోనే సావిత్రి బాయి బ్రతికుంటారు, అందరం కలిసి బ్రతికిద్దాం.. బీపీ నాయక్



**ఖమ్మం/ వైరా జనవరి 3 (అక్షరంన్యూస్)**

ఆడపిల్లలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుంది. సమాజంలో ఉన్న రుగ్మతలన్నీ తొలుగుతాయని నమ్మి స్త్రీ విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన మాతృమూర్తి శ్రీ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ , సిపిఎం మధిర డివిజన్ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఆర్ జె సి విద్యా సంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ, బోనకల్ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారిమణుల ఆశయ సాధన సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచేదే

### కమ్యూనిస్టులే , సిపిఐ నేత భాగం



**ఖమ్మం/ వైరా జనవరి 3 (అక్షరంన్యూస్)**

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాల ద్వారా పేదలకు అండగా నిలిచింది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శ్య వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు సిపిఐ 100 శత ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కొణిజలలో సిపిఐ సీనియర్ నాయకులు బోడపోతుల లక్ష్మయ్య కొప్పురారు వెంకటేశ్వర్లు సన్మానించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. 100 సంవత్సరాల సిపిఐ చరిత్ర స్ఫూర్తిని నేటి తరాలకు కల్పిస్తూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు విద్యా వైద్యం కనీస సౌకర్యాలు కల్పన కోసం ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు కోసం శక్తివంతమైన పోరాటాలు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఎర్రబాబు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ శాఖ కార్యదర్శి స్వర్ణ రమేష్ తోటపల్లి సీతారాములు కొన్నినేని వెంకయ్య బండారు పుల్లయ్య రైతు సంఘం మండల కార్యదర్శి తండు సామయ్య సోమయ్య బండారు మల్లికార్జున్ నాగేశ్వరరావు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్షిప్‌లను పెంచాలి

### -ఫీజు బకాయిలను చెల్లించాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 3.**

విద్యార్థుల స్కాలర్షిప్లను పెంచారని, ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పాఠశాల, కళాశాల విద్యార్థుల స్కాలర్షిప్ లను పెంచాలనే డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుల పిలుపుకు అనుగుణంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీని కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణముగా విద్యార్థుల స్కాలర్షిప్పులు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కళాశాల విద్యార్థులకు రూ 20 వేలు, కర్ణాటక రాష్ట్రంలో 15వేలు స్కాలర్షిప్లు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ .. 5500 మాత్రమే అందజేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కళాశాల విద్యార్థులకు రూ..20 వేల స్కాలర్షిప్లు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, నిరుద్యోగ యువకులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చసి , ప్రతి మాసం రూ..5500 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రూ ..20 లక్షల స్టైపండు అందజేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు మురళీధర్ స్వామి, బీసీ నాయకులు నాసర్, యువజన నాయకులు గుదే వీరన్న, తదితరులు ఉన్నారు.

# మహిళలూ... ఆర్థిక విజయోస్తు



విజయ దశమి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ పండగ. ఆర్థికంగా మనం చేస్తున్న తప్పులను సరి దిద్దుకొని, ఉన్నత స్థాయికి చేరేందుకు ఏం చేయాలన్నది తెలుసుకునేందుకు ఇంతకన్నా మంచి తరుణం ఏముంటుంది?అందుకే, ఆర్థికంగా మహిళలు విజయం సాధించేందుకు పాటించాల్సిన సూత్రాలేమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? చూద్దాం.మహిళలకు సహజంగానే అనేక పనుల్లో నైపుణ్యం ఉంటుంది. ఆర్థిక వనరుల నిర్వహణ వారికి కొత్తేమీ కాదు. నిపుణులు, వ్యవస్థాపకులు, గృహిణులు ఎవరైనా సరే.. వారు సంపాదన, ఖర్చు, పొదుపు-పెట్టుబడుల వంటి నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతమంది ఇప్పటికీ చిన్న చిన్న సందేహాలతో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వేరే వారికి అప్పగిస్తుంటారు. ఈ పరిస్థితి రాకుండా మహిళలు తమ ఆర్థిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు పాటించాల్సిన తొమ్మిది కీలక అంశాలను ఇక్కడ తెలుసుకుందాం.సరైన దృష్టితో..పెట్టుబడి అంటే రాబడిని పెంచాలి. నష్టాలను తగ్గించాలి. మదుపు చేసినప్పుడు సహనంతో ఎదురుచూడాలి. మార్కెట్ పరిస్థితులను మనం శాసించలేం. కానీ, మార్కెట్లో పెట్టుబడి అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనేది నేర్చుకోవచ్చు. అందుబాటులో ఉన్న పథకాలను సరైన దృష్టితో చూడాలి. మీ ఆర్థిక స్థితి, సామర్థ్యం, నష్టభయాన్ని భరించే శక్తి, ఆంకాంక్షలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువులు చెప్పిన మాటలు విని తమకు ఏమాత్రం అవగాహన లేని పథకాలను ఎంచుకుంటారు. నష్టపోయి తర్వాత ఆయా పథకాలను నిందిస్తారు. ఇది సరికాదు.భావోద్వేగాలకు దూరంగా..పొదుపు, పెట్టుబడి విషయంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా విజయం సాధించగలం. నిర్లక్ష్యంగా మదుపు చేసినప్పుడు ఒక వ్యక్తి ఆర్థిక వినాశనానికి దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం. స్వల్పకాలంలోనే అధిక రాబడినిస్తామంటూ చెప్పే మోసపూరిత పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు. ఇది ఎంతో ప్రమాదకరం. ఎవరు ఏమి చెప్పినా, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి. వాస్తవాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.నిధిని విస్మరించొద్దు..ఎప్పుడు ఏ అనిశ్చితి మన ముందుకు వస్తుందో చెప్పలేం. అందుకే, అత్యవసర నిధి ఎంతో అవసరం. మీ ఆదాయం, ఖర్చులు, రుణ వాయిదాలు, ఇతర అవసరాలను ఒకసారి లెక్కించుకోండి. అవసరమైనప్పుడు వేగంగా నగదును తీసుకునేందుకు వీలుగా ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక వ్యవధితో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో జమ చేయడం మంచిది. మీ పేరుపై ప్రత్యేకంగా పొదుపు ఖాతా ప్రారంభించి, కేవలం అత్యవసర నిధి మాత్రమే అందులో ఉండేలా చూసుకోండి.సాధారణంగా బీమా పాలసీలంటే అన్నీ పురుషులకే అన్నట్లు భావిస్తారు. ఇది పొరపాటు. ఉద్యోగం చేస్తున్నా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బీమా పాలసీ ఉండాల్సిందే. ఇది జీవితంలో అస్థిరత నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలు రెండూ మీ ఆర్థిక ప్రణాళికలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. అత్యవసర నిధి ఉంది కదా.. బీమా ఎందుకు అనే ధోరణి సరికాదు. ఈ రెండూ వేర్వేరు అని గుర్తించండి.లక్ష్యాలను నిర్ణయించుకోండి..మీ అత్యవసర నిధి, బీమా అవసరాలు తీరిన తర్వాత.. పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మిగులు మొత్తం ఎంతన్నది చూసుకోవాలి. ఇందులో నుంచి స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలేమిటో నిర్ణయించుకోవాలి. అప్పుడే సరైన పథకాల్లో మదుపు చేయగలరు. ఈక్విటీల్లో దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టాలి. ఇందులోనూ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ వంటి షేర్లను ఎంచుకోవచ్చు. నేరుగా షేర్లలో మదుపు చేసినప్పుడు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలి. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, స్థిర ఆదాయాన్నిచ్చే పథకాలనూ ఎంచుకోవాలి. స్వల్పకాలం కోసం బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్లను ఎంచుకోవడం మంచిది.మిశ్రమ పథకాల్లో...మొత్తం పెట్టుబడిని ఒకే పథకానికి కేటాయించడం చాలామంది చేసే పొరపాటు. కేవలం బంగారం మాత్రమే కొంటాం అనుకుంటారు కొందరు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ వెళ్తారు మరికొందరు. ఇలా ఒకే పథకాన్ని నమ్ముకోవడం ఎప్పుడూ మంచిది కాదు. కొంత నష్టభయం ఉన్నా అధిక రాబడినిచ్చే ఈక్విటీ ఆధారిత పథకాలు, సురక్షితంగా ఉండే డిపాజిట్లు, బంగారం, డెట్ ఆధారిత పథకాలు పోర్ట్‌ఫోలియోలో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే దీర్ఘకాలంలో అవి మీ ఆర్థిక విజయ సాధనకు తోడ్పడతాయి.ఖర్చులను తట్టుకునేలా..పెట్టుబడులు ఎప్పుడూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉండాలి. ఆదాయం లేని రోజున అవి మీకు భరోసాను కల్పించాలి. రాజకీయ అనిశ్చితి, వడ్డీ రేట్ల హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఇలా ఎన్నో అంశాలు మీ పెట్టుబడులను ప్రభావితం చేస్తాయి. వీటన్నింటినీ తట్టుకుంటూ స్థిరంగా మీ పెట్టుబడులు వృద్ధి చెందేలా చూసుకోవాలి.

## సావిత్రిబాయి పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శం..:టికే ప్రసన్నన్




ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

సావిత్రిబాయి పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని యువతకు స్ఫూర్తిదాయకమని తల్లాడ యూనివర్సల్ స్కూల్ కరస్పాండెంట్ టికే ప్రసన్నన్ అన్నారు. శుక్రవారం తల్లాడలోని యూనివర్సల్ విద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీకే ప్రసన్నన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా దినోత్సవం గా ప్రకటించడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. 1831 లో మహారాష్ట్ర జన్మించిన సావిత్రిబాయి ,మహాత్మ జ్యోతిబాపూలే తో వివాహ అనంతరం భర్త తోడ్పడు తో చదువు నేర్చుకుని మూఢాచారాలకు వ్యతిరేకంగా మరియు బాలికల విద్య నేర్పడం గురించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సోఫియా, యాకుబ్, మోహన్, అరుణ, మనీష, కుమారి, జాన్సీ, భద్రకాలి, కృష్ణవేణి, రోహిణి, నాగేశ్వర్ రావు సమత, లావణ్య, సిరి, రమ్య, గీతాంజలి తతితరలు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే..



జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి. ఏఐఎస్ఎఫ్

ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

చాతుర్వర్ణ వ్యవస్థ మనువాద దురాగతాలనెదిరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధురాలు సావిత్రిబాయిపూలే అని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ అన్నారు .. స్థానిక ఖమ్మం యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ కళాశాల సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.రావి శివరామకృష్ణ మాట్లాడుతూతను చదువుకుని సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి రాళ్ళు, రప్పలు, పేడ, మీద పడుతున్న వాటిని పువ్వుల్లా భావించి లక్ష్యసాధనలో వెనకడుగు వేయలేదు పురుషులే కాదు సాటి స్త్రీల సూటిపోటి మాటలతో ఆశీర్వచనాలుగా స్వీకరిస్తూ ముందుకు సాగిన మహిమాన్విత స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే వేల సంవత్సరాలుగా భారత స్త్రీ కి విద్య అందుబాటులో లేదు ఆ విద్య విజ్ఞాన జ్యోతినీ స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి....మనువాదుల చెర నుండి విడిపించి భారత స్త్రీ జాతికి విముక్తి అందించింది సావిత్రిబాయినీఅని ఆయన కొనియాడారు. భారత స్త్రీ జాతికి తొలిగా అక్షరాభ్యాసం చేసింది..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి శివ గోపి హరికృష్ణ నరేష్ సాయి రాకేష్ రోషన్ పల్లవి అనూష రమ్య స్వాతి పావని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు గట్లనర్సింగాపూర్ విద్యార్థులు



హనుమకొండ/భీమదేవరపల్లి /జనవరి 03(అక్షరం న్యూస్):

ఇంగ్లీష్ ఒలంపియాడ్, మండల స్థాయి ఉపన్యాస పోటీలు శుక్రవారం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో ముల్కనూర్ మోడల్ స్కూల్, ముల్కనూర్, కొత్తకొండ, గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గట్లనర్సింగాపూర్ పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు, బొంతల సృజన,అఖిల, జి.ఉత్తేజిత లు స్ట్రీమ్ వన్ విభాగంలో ప్రథమ ద్వితీయ ,తృతీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్ట్రీమ్ టు విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థులు అక్షయ, వి. బ్లసీన ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఉపన్యాస పోటీలలో స్ట్రీమ్ వన్ విభాగంలో సృజన, ఉత్తేజిత లు ఎంపికయ్యారు. స్ట్రీమ్ టు విభాగంలో ఉపన్యాస పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు జే.కార్తిక ప్రథమ స్థానం సాధించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళా అభ్యుదయవాది సావిత్రీ బాయి పూలె



ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి టౌన్ జనవరి 03 అక్షరం న్యూస్ తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహిళల అభ్యున్నతి కోసం పనిచేసిన అభ్యుదాయవాది సావిత్రీ బాయి పూలే అని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేన సురేష్ గౌడ్ అన్నారు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారంగా ప్రకటించడం హర్షణీయమన్నారు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మహిళ ఉపాధ్యాయులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువాతో ఘనగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ తూముల సుభాష్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడగోని శ్రీనివాస్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్ ఎరుకల రమేష్ తాడూరు శ్రీమాన్ కట్ట నరేంద్ర చారి కోదాది భాస్కర్ తిరుమల రావు కనకయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్రాంతి కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..




ఖమ్మం/ వైరా జనవరి 3 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలని, సామాజిక విప్లవకారిణి అని, భారతీయ సంఘసంస్కర్త అని, రచయిత్రి, కుల మతాలకు వ్యతిరేకంగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని, నిమ్న వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశులు, మహిళలు, సకలజనులు హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతని విశ్వసించారు. అసత్యపు అగ్రవర్ణ దురంకారపు నిచ్చెనమెట్ల, కుల వ్యవస్థ నిర్మాణమైన సమాజంలో, సత్యాన్ని సోధించడానికి 1873లో తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి (సత్యసోదక్) సమాజ్ ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కొరకు నిరంతరం శ్రమించారని వివరించారు. ప్రతి విద్యార్థి ప్రస్తుత సమాజంలో జరిగే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, ఆధునిక సమాజాన్ని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులే అధ్యాపకులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు పాటల పోటీ, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, యన్.ఎస్.ఎస్. పీ.ఓ లింగారావు, చైతన్య, ధనమ్మ,లత, మరియు ఈరోజు అధ్యాపకులుగా వ్యవహరించిన అనూష, సానియా, తిరుపతమ్మ, గౌతమి,పావని, మరియు అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూమిని పరిరక్షించాలని కలెక్టర్ కి ఫిర్యాదు


తేది: 03/01/2025

పెద్దపల్లి టౌన్ జనవరి 03 అక్షరం న్యూస్ కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్లలో సర్వే నెంబర్ 185 లో గల 43.03 ఎకరాల చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైందని అదే గ్రామానికి చెందిన కౌంజు కుమార స్వామి తెలిపారు. శిఖం భూమిలో దాదాపు 30 ఎకరాల వరకు కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడ్డారని వాపోయారు. చెరువు కింద దాదాపు 100 ఎకరాల సాగు అయ్యేదని, శిఖం భూమి ఆక్రమణలతో ప్రస్తుతం 20 ఎకరాలు కూడా సాగు కావడం లేదన్నారు. చెరువు శిఖం భూమి ఆక్రమంతో చెరువులో నీరు లేక భూములు సాగు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలపై అనేక సార్లు జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు భూ ఆక్రమణలపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయురాలికి సన్మానం
- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-03 అక్షరం న్యూస్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ
- పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-03 అక్షరం న్యూస్‌బీ

రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాల సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీటీఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నము భోజన విరామ సమయంలో స్థానిక మండల వనరుల కేంద్రము వద్ద మండల విద్యాధికారి రాజిరెడ్డి ఎస్ ఓ శైలజ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ల చేతుల మీదుగా నూతన ఆంగ్ల సంవత్సరము 2025 కు సంబంధించిన డీటీఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సుమారుగా గత నెల రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె వలన రాష్ట్ర, జిల్లా, మండల పరిధిలో అనేక పనులు ఆగిపోయాయి. అన్నారు కేజీబీవీ, యు ఆర్ ఎస్ పాఠశాలల్లో విద్యాబోధన కుంటుపడిందని . వారు చాలా సంవత్సరాల నుండి వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు , సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం కు నోచుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులరైజ్ చేయాలని, అంతవరకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు ఆడెపు గణేష్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్స్, పెన్షనర్స్ చెల్లింపులు వంటి సప్లమెంటరీ బిల్స్ ఆర్థిక సంవత్సరం ముగింపులోకి వస్తున్న ప్రస్తుత తరుణంలో అయినా వెంటనే చెల్లించాలని, ఇంకా జాప్యం చేయడం తగదని తెలిపారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి ఉమా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన పి ఆర్ సి, 4 డి ఏ ల బకాయిలు పేరుకుపో వడం వంటి ఆర్థిక సమస్యలు, పలు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఇంకా కూడా పరిష్కారం కాకపోవడం విచారకరమని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గడ్డం లక్ష్మారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఆడెపు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉమా శంకర్, జిల్లా కౌన్సిలర్లు . లక్ష్మణ్, రఘుపతి రెడ్డి . ప్రభాకర్, రవీందర్, మల్లారెడ్డి, యాదగిరి తదితర డిటిఎఫ్ ముస్తాబాద్ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మహేష లు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీ నియామకం..



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )

జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ప్రకటన విడుదల చేశారు. ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన శీల ప్రశాంత్, మోరాయిపల్లి గ్రామానికి చెందిన మెరుగు నవీన్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా, గూడెం గ్రామానికి చెందిన కోలా అక్షయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, నామాపూర్ గ్రామానికి చెందిన బండిపెల్లి నవీన్ ని కార్యదర్శిగా, ఛీకోడ్ గ్రామానికి చెందిన ఊరడి ప్రశాంత్ నీ కోశాధికారిగా, చిప్పలపల్లి గ్రామానికి చెందిన మేకల లింగం గారిని సహాయ కార్యదర్శిగా, మండల గౌరవ అధ్యక్షులుగా రంజాన్ నరేష్ నియామకం చేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు తమ నియమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ తంగళ్ళపల్లి గౌరవ అధ్యక్షుడు ఏగుర్ల ప్రశాంత్ , చందుర్తి మరియు రుద్రంగి మండలాల గౌరవాధ్యక్షులు నాగం మురళి , వేములవాడ రూరల్ మండలం ఉపాధ్యక్షులు వంగ మహేందర్ లు పాల్గొన్నారు

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి , వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అక్షర క్లబ్ అధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణుల చేత కొండాపూర్ లోని రెడ్డిసంఘ భవనంలో శుక్రవారం ఉచితంగానిర్వహించిన కంటి పరీక్షలకు విశేష స్పందన లభించింది. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న 15 మందిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రికి వారి వాహనంలోనే తీసుకొని వెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి, మందులు ఇప్పించి, భోజన వసతి కల్పించి తిరిగి పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో వచ్చి వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ అవకాశం కల్పించిన రేకుర్తి కంటి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ బీరయ్య గ్రామ కార్యదర్శి గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇమంది ఉదయ్‌ను పరామర్శించిన ఎంఎల్సీ కోదండరాం..



ఇమంది కళ్యాణ్ కృష్ణ కు నివాళులు ..

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 3 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కోదండరాం పరామర్శించారు.. ఇటీవల హైదరాబాదులో మరణించిన కళ్యాణ్ కృష్ణ ఉదయ్ కుమార్ కు సోదరుడు. డిసెంబర్ 26వ తేదీ ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదు వారాసిగూడలో కళ్యాణ్ కృష్ణ మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనకు తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ కోదండరాం కొత్తగూడెం పాత బస్ డిపో ఏరియాలో ఉన్న ఉదయ్ కుమార్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా తన సహాయ సహకారాలు కళ్యాణ్ కృష్ణ కుటుంబానికి ఉంటాయని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కోదండరాం యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొనుగోటి సంపత్ , వల్లాల భరత్, సాక్షి టీవీ శివ,చందు,ఇమంది హరికృష్ణ, శివ సుమన్ వినయ్ సంపత్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్



ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం రఘునాథపాలెం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్ధన్ ని ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు . శుక్రవారం బల్లేపల్లిలోని పుష్ప ఫ్యామిలీ రెస్టారెంట్లో ఖమ్మం జిల్లా రియల్ ఎస్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించారు . ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు నారగోని ప్రవీణ్ , పగడాల రంగారావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు . సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు . సంఘంలో రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా , నగర, మండల , గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. ముందుగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాటేపల్లి జనార్ధన్ ను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా కాటేపల్లి జనార్ధన్ మాట్లాడుతూ సంఘానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నా రు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులు పెద్దిరాజు, కార్యదర్శులు కోట వెంకటరెడ్డి,అన్నం వీర ప్రసాద్, జిల్లా నాయకులు బుర్ర సురేష్ బాబు,ఎస్కే అన్వర్ పాషా, కే కైలాష్, పఠాన్ జానీ, జల్ది శ్యాము, పామర్తి నాగేశ్వరరావు, మదర్, ప్రసాద్ రెడ్డి, కన్నారావు, దేవుళ్ళ వెంకట్, పాశం నరేష్, నున్న కృష్ణప్రియ, వెంకటకృష్ణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

- గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ.
- మాట ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి రూరల్ జనవరి 3 అక్షరం న్యూస్



పెద్దపల్లి మండలం కాపులపల్లి నుండి గోపయ్యపల్లి వరకు రూ.1కోటి తో మరియు సుల్తానాబాద్ మండలం, నారాయణరావుపల్లి నుండి సాంబయ్యపల్లి వరకు రూ. 1 కోటి తో నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణం పనులను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్లు విస్తరణ చేస్తున్నామని అన్నారు. అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లించామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. గత 10ఏళ్ళ పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినా ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పేదలు, రైతుల కోసం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న 4 ఏళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,మరియు డైరెక్టర్లు, విండో ఛైర్మన్లు మరియు కౌన్సిలర్లు మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి : ఆర్టీఓ రజని





మద్నూర్ /జనవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని వాసవి విద్యాని కేతాన్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు ఆర్టీఓ రజని అవగాహన కల్పించడం జరిగింది. శుక్రవారం రోజున వాసవి పాఠశాలలో జాతీయ రహదారి మహోత్సవం కార్యక్రమం భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్టీఓ రజని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగునటువంటి సూచనలు తెలియజేశారు. వాహనాలు నడుపే వారు జాగ్రత్తగా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతేయ్ ప్రమాదాలు సంబవించడం జరుగుతుందని తెలిపారు. అతివేగంగా వాహనాలు నడుపారాదని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు అటు ఇటు చూసి జాగ్రత్తగా రోడ్డు దాటాలని కోరారు. రోడ్డు దాటేటప్పుడు పరుగేత్తకుండా మెల్లిగా వెళ్లాలని కోరారు. రోడ్డుకు కుడి వైపు నుండి వాహనాలు నడపాలని , కాలినడకతో వెళ్ళినప్పుడు రోడ్డుకు కుడి వైపు నుండి నడవాలని కోరారు. చిన్న పిల్లలు వాహనాలు నడపారాదని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన వారే వాహనాలు నడపాలని కోరారు. చిన్న పిల్లలు వాహనాలు నడుపుతేయ్ పోలీస్ సిబ్బంది వారికి పట్టుకొని కేసులు నమోదు చేస్తారని తెలిపారు. వాహనాలు అజగ్రత్తగా నడపడం మూలంగా ప్రతి సంవత్సరం సుమారు 6 లక్షల మంది అజాగ్రత్త వాహనాలు నడపడం వలన మృతి చెందటం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించే సూచనలను పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలనీ కోరారు. ప్రతి ఇంట్లో వాహనాలు బైక్, ఆటో కార్లు ఉంటాయని తెలిపారు. బైక్ పైన ప్రయాణం చేసే వారు ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకొని సురక్షిత ప్రయాణాలు చేయాలనీ కోరారు. తప్పతాగి వాహనాలు నడుపుతేయ్ ప్రమాదాలు సంబవించి రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం వాహనదారులు మృతి చెందటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఇంటికి వెళ్లినంక ఇంట్లో బైక్ ఉన్నవారు తండ్రి కానీ, అన్నా వారి వద్ద బైక్ ఉంటే తప్పకుండ హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనీ విద్యార్థుల ద్వారా తమ కుటుంబ సభ్యులకు ఒక సందేశం అందే విధంగా రోడ్డు నియమాలు, నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేసి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని అవగాన ద్వారా తెలిపారు. వాసవి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాన కల్పించి రోడ్డు ప్రమాదలకు బ్రేక్ వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించడం జరుగుతుందని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాలపై అవగాన కల్పించిన ఆర్టీఓ సిబ్బందికి పాఠశాల సిబ్బంది వారికి శాలువా తో సన్మానం చేసి గౌరవావందనలు అందించడం జరిగింది. వాసవి పాఠశాల కరస్పండెంట్ వినోద్, స్నేహ, ఆర్టీఓ రజని, కానిస్టేబుల్ గంగామణి పాల్గొన్నారు.

## మట్టా దయానంద కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లక్ష్మీపురం గ్రామ నాయకులు బండి బాలశౌరి



ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేద ప్రజల ఆశాజ్యోతి మట్టా దయానంద్ కి లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల పక్షాన ఉన్నటువంటి నాయకులు మట్ట దయానంద్ అని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు స్వీకరించాలని ఆయన తెలియజేశారు.

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -03 అక్షరం న్యూస్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులలో ఉన్న ఆత్మ న్యూన్యత భావాన్ని తొలగించి వారిలో విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మేలు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న శ్రమ ను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందని, బాగా పని చేసే ఉపాధ్యాయులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అకాడమిక్ అధికారి పీఎం షేక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.21 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం



స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి %ూ%3: వ్యవసాయ రంగగానికి పెద్ద పీట వేస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో కుడా ఒక ఆర్థిక సం వత్సరంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేసిన దాఖలాలు లేవని, తెలంగాణలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే ఈ ఘనత దక్కుతుందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామస్థులతో ఆయన శుక్రవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమా నికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ మియా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ వరంగల్ ఎంపి కడియం కావ్య, నేను స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని, మీకు చేసే అవకాశం మా తండ్రి కూతుళ్ళిద్దరికి ఒకే సారి కల్పించడం మా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నిడిగొండ పీఏసీఎస్ లో కొన్ని సాంకేతిక కారణాల వల్ల పంట రుణాలు మాఫీ కాని రైతులందరికి త్వరలోనే మాఫీ జరిగేటట్లు కృషి చేస్తానని, సంక్రాంతి నుండి ఎలాంటి ఆంక్షలు లేకుండా సాగు చేసిన ఎన్ని ఎకరాలకైనా ఎకరాకు రూ.7500 చొప్పున ప్రభ త్వం రైతు భరోసా ఇవ్వనుందని అన్నారు. నేషనల్ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు జనగామ నుండి పెద్ద పెండ్యాల వరకు ఇరువైపుల సర్వీస్ రోడ్లు, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేటట్లు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. నిడిగొండ చెరువు తూము మరమ్మతుల కోసం, స్మశానవాటికకు వెళ్లేందుకు నిడిగొండ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిదులు మంజూరు చేయడానికి. అలాగే గ్రామానికి 75 ఇందిరమ్మ ఇళ్లు మంజూరికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నిడి గొండ- పతే షాపూర్ వద్దనిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన భూమిని రైతుల నుండి కొనుగోలు చేసేటట్లు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కడియం శ్రీహరి ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, లింగాజీ, గంగిడి నర్సింహా రెడ్డి, బొల్లం అజయ్, కోళ్ల రవిగౌడ్, బోనాసి క్రాంతికుమార్, బాషుమియా, తోటకూరి రమేష్, పెద్దగోని అంజయ్య, బిర్రు లక్ష్మి. రాంరెడ్డి, కరుణాకర్ రెడ్డి, లింగాల జోగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 03(అక్షరం న్యూస్):

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, జ్యోతి, సుకన్య, అగ్ని జ్యోతి, ఇందిరా ఠాగూర్, నాగలత, రాధిక లను పాఠశాల ఉపాధ్యాయుడు రామానుజాచారి కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మహిళా శక్తి గొప్పతనాన్ని కీర్తించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



హనుమకొండ/భీమదేవ రపల్లి/జనవరి 03(అక్షరం న్యూస్):

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామ పంచాయితీ వద్ద శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ఆర్.భవాని, ద్వితీయ బహుమతి ఎం.మానస, తృతీయ బహుమతి కె.అర్చన, చతుర్ధ బహుమతి ఎ.కోమల, పంచమ బహుమతి ఎం.కావ్య గెలుచుకున్నారు. మండలంలో పలు గ్రామాల్లో నేడు, రేపు రంగుల కలయిక పోటీలు నిర్వహిస్తారు. ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్, వివోఏలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తల్లాడ మండల పంపుఆపరేటర్ల యూనియన్ ఎన్నిక..



సమస్యలు పరిష్కరించాలని కోరుతూఎంపీడీవో కి వినతి..

ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పంపు ఆపరేటర్ల సమావేశం బానోతు నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో మండల పంపు ఆపరేటర్ల నూతన సంఘం నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తల్లాడ మండల అధ్యక్షులుగా బానోత్ నరేష్ ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి భవాని ఉపాధ్యక్షునిగా తేలపుట్ల వెంకటేశ్వర్లు కోశాధికారిగా మాగంటి లాజరు, సలహాదారునిగా కిన్నెర చిట్టయ్య, సోషల్ మీడియా ఆర్గనైజర్ గా యన్ ప్రసన్నకుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం పంపు ఆపరేటర్ల సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మీ సమస్యల గురించి పై అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 03: మహిళల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి అణగారిన వర్గాల ప్రజలతో పాటు వ హిళలకు చదువు నేర్పించి వారి జీవితాలలో అక్షర జ్యోతులు నింపిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావి త్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి మాదిగ లాయర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పివి రత్నం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పివి రత్నం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం అందరూ అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉ పాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమ%శీ%లో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ బైరపాక జయకర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్ ముప్పిడి శ్రీధర్. అరూరి శ్రీనివాస్, కొంరెల్లి, మహేందర్. కొడిదేటి కుమార్. ఎల్లయ్య, దయాకర్, బంద రవీందర్, మాల్యానాయక్, మధు, దర్శనాల రవి తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్..



ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహిం చకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు..

చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు

తీసుకొవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు. మానవ ప్రాణాలకు, పక్షులకు, జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎల్ఐసి క్యాలెండర్ ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 3 అక్షరం న్యూస్:పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య జ్ఞానేంద్రాచారి పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి



కాల్వ శ్రీరాం పూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 3 అక్షరం న్యూస్: మహిళ ఉపాధ్యాయ ది నో త్స వ సందర్భంగా కాల్వ శ్రీ రాం పూ ర్ మండలంలోని అంగన్వాడి 1వ సెంటర్లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాల్గొని ఆమె యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ కు ఒక బ్లాక్ బోర్డ్, నాలుగు కార్నర్ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త అయిన జ్యోతిరావు పూలే సహాయంతో విద్య నేర్చుకొని మహిళల కోసం విద్యాలయాలు ఏర్పాటు చేసి మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని వంటింటికే పరిమితం కాకుండా ఉండాలని, సమాజంలో స్త్రీల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వ్యవస్థను వ్యతిరేకిచ్చిందన్నారు. స్త్రీలు చదువుకొనుటలో తన వంతు పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం సంతోషదాయకమన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గారికి మంత్రి శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఆషాడపు సురేష్, కొంత మధుకర్, గడ్డం రాజేష్, బందెల శ్రీనివాస్, మద్దుల నరేష్, పాల్గొన్నారు

## వేద వ్యాస హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 3 అక్షరం న్యూస్:మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యా యులను ఘనంగా సన్మానిం చుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలి అంటే మొదటగా మహిళలే అక్షరాస్యులు అవ్వాలని జ్యోతిరావు పూలే దంపతులు భావించి మహిళా చైతన్యం కోసం బడుగు బలహీన వర్గాల బాలికలకు, మహిళలకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ, ఎన్నో అవమానాలను భరిస్తూ దళితవాడల్లో బాలికా పాఠశాలను స్థాపించి అంచలంచలుగా దేశం మొత్తం విద్యాసంస్థలు స్థాపించి ప్రతి బాలిక, ప్రతి మహిళ విద్యావేత్తగా ఎదిగేలాగా సామాజిక రుగ్మతలను పారదోలే విధంగా శిక్షణ ఇచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, అలాగే నేటి సమాజంలో బాలికలు ,మహిళలు విద్యావంతులై సమసమాజ అభివృద్ధికి తోడ్పాటు అవ్వాలని అలాగే విద్యావంతులుగా, ఆర్థిక ,సామాజిక, రాజకీయ రంగాల్లో మహోన్నతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దివాకర్ ,ప్రిన్సిపల్ సదయ్య ,సీనియర్ కరస్పాండెంట్ అనుముల రాజు, దిశా రిపోర్టర్ వెంకటరాజం ,మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిహెచ్ దేవామని, జి లావణ్య, డి స్వాతి, టీ కావ్య, బి శ్రావణి, పీ కావ్య, ఎం శ్రీలేఖ, కే అర్చన, పి శ్వేత, టి జోష్నాదేవి, శ్రీకాంత్ ,స్వరూప, రాజేశ్వరి ,అశోక్, క్రాంతి, బద్రి తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన సిఐఎస్ఎఫ్ 31వ బ్యాచ్ కానిస్టేబుల్ ఫైర్ శిక్షణ కార్యక్రమం.,. విశ్వాంత్ బసత్రో ఆల్ రౌండర్ ప్రతిభ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 31వ బ్యాచ్ కానిస్టేబుల్/ఫైర్ బేసిక్ ట్రైనీల ద్వారా కఠినమైన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు శుక్రవారం సగర్వంగా ప్రకటించింది. కొత్తగా శిక్షణ పొందిన ఈ అగ్నిమాపక విజయాలను పురస్కరించుకుని హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ యొక్క ప్రధాన శిక్షణా సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ లో 03.01.2025న గ్రాండ్ పాసింగ్-అవుట్ పరేడ్ జరిగింది. సిబ్బంది, ఇప్పుడు అగ్ని మరియు భద్రత యొక్క ద్వంద్వ పాత్రలలో దేశానికి సేవ చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారు. ఈ బ్యాచ్లో 1300 మంది ట్రైనీలు ఉన్నారు, వీరు హైదరాబాద్లో 27-వారాల అగ్నిమాపక శిక్షణ కార్యక్రమం మరియు వివిధ సిఐఎస్ఎఫ్ ఆర్టిసి లలో సమగ్ర 15-వారాల భద్రతా శిక్షణా మాడ్యూల్లో ఉన్నారు. ఆధునిక అగ్నిమాపక భద్రతా పద్ధతులు, అత్యవసర ప్రతిస్పందన, విపత్తు నిర్వహణ మరియు అధునాతన భద్రతా ప్రోటోకాల్లలో శిక్షణ పొందినవారు ప్రావీణ్యం కలిగి ఉన్నారని ఈ చక్కటి పాఠ్యప్రణాళిక నిర్ధారిస్తుంది. శిక్షణ పొందిన వారికి అగ్ని నివారణ, అణచివేత మరియు పరిశోధన గురించి ప్రాక్టికల్ మరియు సైద్ధాంతిక పరిజ్ఞానం ఇవ్వబడిందిబీ అధునాతన అగ్నిమాపక పరికరాలు మరియు సాంకేతికతలు మరియు పారిశ్రామిక అగ్ని భద్రత మరియు ప్రమాదకర మెటీరియల్ మేనేజ్మెంట్పై ప్రత్యేక మాడ్యూల్స్తో హ్యాండ్-ఆన్ అనుభవం.ముగింపు కార్యక్రమానికి పాసింగ్ ఔట్ పరేడ్కు ముఖ్య అతిథిగా హాజరైన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ రాజ్విందర్ సింగ్ భట్టి ఐపీఎస్, పరేడ్ను పరిశీలించి శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథి ట్రైనీలను వారి అద్భుతమైన విజయానికి అభినందించారు. దేశంలోని వివిధ ముఖ్యమైన ఇన్స్టాలేషన్లలో భద్రత మరియు భద్రతను నిర్ధారించడంలో వారు పోషించే కీలక పాత్రను నొక్కి చెప్పారు. సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ తన హృదయాన్ని వారిని కోరారు. ఫైర్ సేఫ్టీ మరియు సెక్యూరిటీ మేనేజ్మెంట్లో అభివృద్ధి చెందుతున్న సవాళ్లను ఎదుర్కోవటానికి వారి నైపుణ్యాలను నిరంతరం అప్గ్రేడ్ చేయాలని ఆయన వారిని ప్రోత్సహించారు.

కె. సునీల్ ఇమ్మాన్యుయేల్ ఐపీఎస్, డైరెక్టర్ ప్రమాణం చేయించారు మరియు కోర్సు నివేదికను సమర్పించారు.. విశాంత్ బసోత్రా, కానిస్టేబుల్/ఫైర్ ఆల్ రౌండ్ బెస్ట్ మరియు ఇండోర్ బెస్ట్గా ఎంపికయ్యాడు. సోను కుమార్, కానిస్టేబుల్/ఫైర్ ఫైర్ డ్రిల్లో బెస్ట్గా ఎంపికయ్యాడు. వారికి సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ద్వారా ట్రోఫీలు అందించారు.. ఈ కార్యక్రమానికి హైదరాబాద్కు చెందిన పోలీసు, ఆర్మీ మరియు ఎయిర్ఫోర్స్లోని సీనియర్ అధికారులు, సిఐఎస్ఎఫ్ హైదరాబాద్లోని యూనిట్ హెడ్లు, శిక్షణ పొందిన వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు, ప్రె మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథితో బహుమతి విజేతల ఫోటోగ్రఫీ ద్వారా కవాతు ముగిసింది.

## రాజ్యసభ ఎంపీ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



జనగామ జిల్లా /రఘునా థపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 03: రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ ఆధ్వర్యంలో శు క్రవారం మండల కాంగ్రెస్ నాయ కులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు మాందాడి అనిల్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తాటికొండ వెంకటేష్ యాదవ్,కంచనపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యముతో మృతి చెందిన కుటుంబానికి బియ్యం "వితరణ"

### అందజేసిన స్థానిక 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 3 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు సుందరయ్యనగర్ సిక్కువాడలో నిరుపేద కుటుంబానికి చెందిన బురాని మన్ కౌర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు తన వంతు 50 కిలోల బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులైన కూతురు రాంబాయ్, యూవరాజ్ సింగ్, హర్భజన్ సింగ్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గడ్డం వెం కటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, బింగి శ్రీధర్, బొల్లి అంబదాస్, లింగం పెల్లి దేవయ్య, కుల్ల శ్రీనివాస్, గాజుల శంకర్, అయిల ప్రవీణ్, దాసరి భూమయ్య, జగిత్యాల మల్లేశం, కొండి రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలోమునిగి మహిళ మృతి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని జానకంపల్లి కుర్దు తండాకు చెందిన మె గావత్ అన్సీ(42) ఈనెల 2న మధ్యాహ్నం 3 గంటలకు తన ఆవులను మేపడానికి గ్రా మ శివారులోకి తీసుకొని వెళ్లి ఆవులను చె రువులో నీరు తాగడానికి తోలి నీటిలో ము నిగి మృతి చెందింది చీకటి పడ్డ తన భార్య ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త వసురాం ఆమె కోసం వెతకగా ఆమె ఆచూకీ లభించ లేదు దీంతో ఉదయం 6గంటలకు గ్రామ శి వారులోని రామసముద్రంవద్దవెళ్లి చూడగా చెరువులో అన్సి శవం నీటి పైకి తేలి ఉంది తన భార్య చెరువులో నీరు త్రాగడానికి వె ళ్లిన ఆవులను తోలే క్రమంలో ప్రమాదవశా త్తు చెరువులో పడిఈతరాక మునిగి మృతి చెందినట్లు భర్త వసురాంఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని ఎల్లారెడ్డిఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 03: ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ లో శు క్రవారం చోటు చేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ చార్బౌలికి చెందిన మహ్మద్ అలీవ ముద్దీన్ (59) రఘునాథపల్లి రైల్వే స్టేషన్ లో అతను ప్రయాణిస్తున్న ఎక్స్ ప్రెస్ రైలు నుండి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు,ఘటనలో తీవ్రంగా గాయపడిన అలీముద్దీన్ను జీఆర్పీ కానిస్టేబుల్ నరేష్ జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. మృతి చెందిన విషయాన్ని వారి బంధువులకు తెలుపగా, వారు ఆస్పత్రికి వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణా రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఇంచార్జ్ ఎంపీడీవో: ప్రకాష్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరం న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన భోజనంమెనూ ప్రకారంఅందిం చాలని ఇం చార్జ్ ఎంపీడీవో ప్రకాష్ సూచించారు శుక్ర వారం ఆయనమండల కేంద్రంలోని తెలం గాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశా లను ఆకస్మిక తనిఖీ చేశారుఈ సందర్భం గాపాఠశాల పరిసరాలను తరగతి గదుల ను డార్మెటరీని మరుగుదొడ్లను పరిశీలిం చారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భో జనంలో పాల్గొన్నారు విద్యార్థులకుమెనూ ప్రకారం భోజనంగుడ్లు చికెన్ పండ్లు స్నాక్స్ ఇస్తున్నారా అని విద్యార్థులనుఅడిగి తెలు సుకున్నారు స్టోర్ రూమ్ లో కూరగాయలు పప్పులు ఇతర ఆహార పదార్థాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తంచేశారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ ఎస్ఎల్ సి బాలరాజు ప్రవీణ్ కుమార్ మంజూరు ఖాజా సంతోష్ సాజిద్ తదితరులు పాల్గొ న్నారు

## రక్త దానం ప్రాణదానంతో సమానం...



- అడపా అనిల్ చౌదరి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనా యకులు మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు ..
- రక్తదానం శిబిరం విజయవంతం...

ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శుక్రవారం తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామం నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువజన నాయకులు అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్ జన్మదిన పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయ్ కుమార్ కి జిల్లా యువజన నాయకులు అనిల్ చౌదరి స్థానిక ప్రజలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూండేటి వీరారెడ్డి, కొమ్మనేని వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, జక్కంపూడి కిషోర్, రాయల రామ్గోవింద శ్రీను, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, జమాల్, వరి కొల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరంన్యూస్: మహిళల అభ్యుదయం కో సం అహర్నిశలు కృషి చేసిన సంఘసంస్క ర్త తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబా యి పూలే జయంతి ఉత్సవాలను శుక్రవా రం ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్య పల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో 5వతరగతి విద్యార్థిని కుమారి బి నవనీత సావిత్రిబాయి పూ లే వేషధారణలో విద్యార్థులకు బోధించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు హెచ్ విశ్వనాథం సహోపాధ్యాయులు సిహెచ్ సంతోష్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతా సావిత్రిబాయి పూలే కి భారతరత్న అవార్డును ప్రకటించాలి..



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు

ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా అధికారంగా ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిమాణం అని సావిత్రిబాయి పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అలాగే ఆమె చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వ ఈ చర్య తీసుకుందని అన్నారు . జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని , ఆమెకు భారతరత్న అవార్డు ఇవ్వాలని , ప్రతి పాఠశాలలో , కళాశాలలో , ఆమె ఫోటో ను పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని , ఆమె జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . బహుజనులంతా ఏకతాటిపై కి వచ్చి సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని రాజాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని ,బహుజన రాజాధికారం వచ్చినప్పుడే, మేమెంతో మాకు అంత వాటా వచ్చినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయ్ కుమార్ , గద్దె వెంకట్రామయ్య , వేంపటి నాగేశ్వరావు నాయుడు , ధామల్ల సత్యనారాయణ , బాసాటి హనుమంతరావు , దాస్ మహారాజ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , ప్రణయ్ , సాయి , తదితరులు పాల్గొన్నారు .

## సావిత్రిబాయి పూలే కు నివాళులర్పించిన ఉత్సవ కమిటీ సభ్యులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:

సావిత్రిబాయి ఆశయ సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కాడి సూర్యంలు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం ఎంతగానో శ్రమించాలని గుర్తు చేశారు. ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్,పంబాల రాజు,సలహాదారు శ్రీరాములు,బిసి నాయకులు కోలమీది యాదయ్య,నయీమ్,బిక్షపతి,మల్లికార్జున్,శ్రీనివాస్ యాదవ్,రాధాకృష్ణ,దళిత నాయకులు వీర్లపల్లి నవీన్,క్రాంతికుమార్,మల్లేష్,బర్ల సుమన్,కె. గౌతమ్,పత్యార నర్సింహా,సంతోష్,కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టిటియు క్యాలెండర్ఆవిష్కరణ




కామారెడ్డి -ఎల్లారెడ్డి / జనవరి3/అక్షరం న్యూస్: తెలంగాణ టీచర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లాఅధ్యక్షుడు ఎండి ముజిబొ ద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారంనూతన సంవ త్సర కాలమానిని జిల్లావిద్యాశాఖాధికారి యస్ రాజుతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గో పాల్ మహిళా సెక్రటరీ షాహెదా పర్వీన్ ఆ ర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు కార్యవర్గ స భ్యులు నారాయణ శ్రీనివాస చారి తదిత రులు పాల్గొన్నారు

## రోడ్లపై చెత్త వేసినా, కాల్చినా చర్యలే




బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఆదేశాలను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శుక్రవారం కాలుష్య నియంత్రణ మండలి వారు విడుదల చేసిన గోడపత్రికను కార్పొరేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారబోయడం కాల్చివేయడం వంటి చర్యలు చేయడం కాలుష్యానికి హాని కలిగించడమే అని వివరించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు చెత్తను మున్సిపల్ సిబ్బందికే అందించి సహకరించాలన్నారు. లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా వేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత మేనేజర్ మంజులత, ఆర్ ఓ కె.శివ కుమార్, ఏఈఈ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్:

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి, రాజేంద్రనగర్ విద్యాధికారి శంకర్ రాథోడ్లు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలు చదువుకోవాలని గొప్ప దృక్పథాన్ని చాటిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ జి, మహిళా ఉపాధ్యాయులు రూపాదేవి, మహేశ్వరి, యామిని, ఉదయలక్ష్మి, ప్రమిద, సులక్షణ, కవిత, వసుంధర, పద్మ జ్యోతి, నాగమణి, సునీత, శ్రీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ఉపాధ్యాయులు సుదర్శన్, నరసింహ చారి, జనార్దన్ చారి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి :మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వట్టినాగులపల్లి వాసులు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 03/ అక్షరం న్యూస్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వట్టినాగులపల్లి బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డిలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. నూతన సంవత్సరంలో బీఆర్ఎస్ మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వారిలో బ్యాగరీ విష్ణువర్ధన్, బక్కని సాయి, పి బెంజిమెన్, ఈ చిరంజీవి, జి పొన్నయ్య, బి విక్రమ్, విజయ్ తదితరులు ఉన్నారు.

## మూఢ నమ్మకాలపై మోడల్ స్కూల్ లో అవగాహన సదస్సు

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి /కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ- సైన్సు- డ్రగ్స్ మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండ గంగయ్య శ్రీ సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఆమె మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు విద్యా పరంగా వెనుకపాటు పరిస్థితిని, మహిళల హక్కుల పోరాటానికి, స్వతంత్రతకు ఆమె కృషి చేసిందని విద్యార్థులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత,సిరి చందన, కీర్తి ప్రియ,అక్షయ అక్షయ ,హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

## అంబేద్కర్ యువజనసంఘంఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరంన్యూస్: మౌలాన్ ఖేడ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా నివాళులు అర్పించారు అనంతరం మండల ప్రధాన కార్యదర్శి కుశల కంటి సా యిలు మాట్లాడుతూభారతదేశంలో మహి ళల చైతన్యానికి ఆదర్శురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ప్రముఖ సంఘ సేవకురాలని దేశంలోనే తొలి మహిళా ఉ పాధ్యాయురాలైన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని ప్రతి ఒక్కరూఆమెను ఆ దర్శంగా తీసుకోవాలని అన్నారు అంబేద్క ర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అట్కరిబబ్లుమాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావి త్రిబాయి పూలే జయంతిని అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సలదారుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రి బాయి పూలే 194 వ జయంతి



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన

సావిత్రి బాయి 194 వ జయంతి కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )

చొప్పదండి లోని డా.బీ. ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కడారి గంగరాజు ల అద్వర్యంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూలి 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించిందని,ఆమె తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహమాడిందని, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు.ఇట్టి కార్యక్రమంలో, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్,మండల అధ్యక్షులు గంగరాజు,జనరల్ సెక్రటరీ లు అరవింద్,క్రాంతి,ప్రభాకర్,కడారి రాజాలింగం,రత్నం,డేవిడ్, మధు,విజయ్ కుమార్,చల్ల కృష్ణ,సుధీర్, లచ్చయ్య,రజాక్,జహంగీర్,లక్ష్మణ్,అంజయ్య,శ్రీనివాస్,ప్రేమ్ కుమార్, ఎల్లయ్య,చిరంజీవి ,బాబు,వినయ్,ప్రదీప్,నరేష్,,హరీష్,శ్రీనివాస్, పాల్గొన్నారు

## ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సావిత్రి బాయి పూలే జయంతి



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్ )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం- శ్రీమతి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినము ను పురస్కరించుకొని పాఠశాల లో పని చేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో , సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్ కుమార్ , రాజమౌళి,గంగాధర్, హరిత, వెంకటేశ్వరరావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి , అనిత, లక్ష్మి, చంద్రశేఖర్ , పాఠశాల సిబ్బంది విజయ లక్షమి , విద్యార్థులు పాల్గోన్నారు.

## రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



చొప్పదండి /కరీంనగర్, జనవరి 03 (అక్షరం న్యూస్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ నందు దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీ విద్యను ప్రోత్సహించినటువంటి సావిత్రి భాయి పూలే జయంతి రోజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా ప్రకటించినందున, ఈ సందర్భాన్ని పూరష్కరించుకొని శుక్రవారం రోజు పాఠశాలలో సావిత్రి భాయి చిత్రపటానికి పూల మాలలు వేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యాసించారు.మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి పూలమొక్కలను అందచేశారు. నేటి కార్యక్రమంలో డైరెక్టర్ కల్నల్ కేసీ. రావ్,ప్రిన్సిపాల్ జీ.కాళహస్తి,సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్ర వారం కామారెడ్డి జిల్లా ఆదనపుకలెక్టర్ శ్రీని వాస్ రెడ్డినికామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారుఈ సంద ర్భంగా ఆదనపు కలెక్టర్ కు శాలువతో స న్మానించినూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పా టు ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీ సామెల్ వె ల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సా యిలు ఉన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609